
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



గురువారం డిసెంబర్ 11 2025 | సంపుటి :03 | సంచిక :161 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# 'మీ డబ్బు.. మీ హక్కు'

**అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి** | **ప్రధాని మోడీ మరోమారు పిలుపు**



అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు..

వివరాలు 2 లో..

# ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది.

వివరాలు 2 లో..

# తిరుమలలో దుపట్టా మోసం

- దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి
- విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి
- మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



2లో

## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు



2లో

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ






- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు.

వివరాలు 2 లో..

# పల్లెలే దేశానికి వెన్నెముక

## అధికారుల పనితీరుతోపే గ్రామాల పటిష్టం



- ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా
- ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు
- ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం
- పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సిఎం పవన్

అమరావతి,డిసెంబర్10: పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది.

వివరాలు 2 లో..

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

రెండేళ్లలో **రూ.1,685.79** కోట్ల సహాయం అందజేత

తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

## అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

## మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్టేష్రన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు.



2లో

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

మొదటి పేజీ తరువాయి

ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది.

## కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

### తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు

మొదటి పేజీ తరువాయి

తిరుపతి,డిసెంబర్10: చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహిధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

మొదటి పేజీ తరువాయి

మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.


# పల్లెలే దేశానికి వెన్నెముక

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళు న్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతులు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ–పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## తిరుమలలో దుపట్టా మోసం

మొదటి పేజీ తరువాయి



తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

## 'మీ డబ్బు.. మీ హక్కు'

మొదటి పేజీ తరువాయి

మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్'

కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్ లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**– మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 10:**
మంచిర్యాల జిల్లా 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న పోలింగ్ లో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటింగ్ హక్కు వినియోగించుకోవాలని బుధవారం మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల,దండేపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,హాజీపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్యతో కలిసి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు.ఆ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు



తీసుకోవడం జరుగుతుందని,ఓటింగ్,కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు,సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.మొదటి విడతలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని జన్నారం,దండేపల్లి,లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్,514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.2 వేల 600 మంది పోలింగ్ విధులు,400 పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని,24 వెబ్ కాస్టింగ్ లొకేషన్ల ద్వారా 200 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని,20 మంది సూక్ష్మ పరిశీలకులు,ఫ్లయింగ్ స్క్వాడ్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థుల ప్రచారం ముగిసిందని,ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని,మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా,నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని,గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని,ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని,మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 10**
మంచిర్యాల జిల్లా తాండూరు మండలంవైద్య సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా వైద్యాధికారి ఎస్ అనిత అన్నారు. తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపైన వైద్యాధికారి, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా సమయపాలన పాటించడం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, పోలింగ్ స్టేషన్లలో వైద్య సిబ్బందిని అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని




ఆదేశించారు.
ఆయా పోలింగ్ కేంద్రాలలో నియమించిన వైద్య సిబ్బంది ఉదయం 6 గంటలకి రిపోర్టు చేయాలని పోలింగ్ అయిన తర్వాత కౌంటింగ్ సమయమైన తర్వాత వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. యూనిఫామ్ లో ఉండాలని మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లరాదని, స్థానిక ప్రజాప్రతినిధులతో దూరంగా ఉండాలని ఎన్నికల కోడ్ ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా 108 సిబ్బంది, ఆర్‌బీఎస్కే సిబ్బంది వైద్యుల వివరాలను అత్యవసరంగా వాడుకోవాలని తెలియజేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు గర్భవతుల నమోదు, టీకాలు, అసంక్రమణ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారణ పైన దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్, మందుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, డీపీవో ప్రశాంతి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి





**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్ )డిసెంబర్ 10**
జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో ఇండ్లను ఆనుకొని భారత్ గ్యాస్ గోదాం నిర్మిస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఇటీవల కలిసి పిర్యాదు చేశారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి అల్లా ఉద్దిన్ కోటి ప్రాంతంలో పర్యటించి గ్యాస్ గోదాం నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతంలో, ఇండ్ల మధ్యలో గ్యాస్ గోదాం నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం వలన భవిష్యత్ లో ప్రమాదాలు ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అమీర్ పేట లోని రేణుక నగర్ లో ఉన్న గ్యాస్ గోదాం వలన ఆప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే గ్యాస్ గోదాం నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, పనులను నిలిపే వేసేలా నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో స్థానిక ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ గ్యాస్ గోదాం ఏర్పాటు చేయడాన్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట DC శ్రీనివాస్, హైడ్రా అధికారి మోహన్ రావు, టౌన్ ప్లానింగ్ ACP సురేష్, AE జమీర్, సివిల్ సప్లై అధికారి జ్యోతి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, కరీంలాలా, ఫాజిల్, రాజేష్ ముదిరాజ్, అష్రాఫ్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

**కమిషనర్ తో మాట్లాడిన తలసాని**

సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో జనావాసాల మధ్య గ్యాస్ గోదాం నిర్మాణం కోసం GHMC ఇచ్చిన అన్ని అనుమతులను వెంటనే రద్దు చేయాలని, జరుగుతున్న పనులను అడ్డుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ GHMC కమిషనర్ కర్ణన్ ను కోరారు. గ్యాస్ గోదాం ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అక్కడి నుండే కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. గోదాం నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కమిషనర్ తో పాటు అన్ని శాఖల అధికారులకు లేఖలను అందజేశారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో గ్యాస్ గోదాం నిర్మాణ పనులు నిలిపి వేయాలని అధికారులు నిర్వాహకులను ఆదేశించారు.

# అనపర్తి నియోజకవర్గంలో 60,129 సంతకాలు సేకరణ

**– కోటి సంతకాల సేకరణ కు ప్రజల నుండి అద్భుత స్పందన: మాజీ ఎమ్మెల్యే సత్తి**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అనపర్తి నియోజకవర్గంలో అధికార పక్షం అంచనాలు తలకిందులు చేస్తూ కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన లభించిందని అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది.కోటి సంతకాల నిర్వహణలో భాగంగా నియోజకవర్గం లో సేకరించిన 60,129 సంతకాలు పత్రాలను పార్టీ జిల్లా కార్యాలయానికి




చెల్లించేందుకు సిద్ధం చేసిన వాహనానికి మాజీ ఎమ్మెల్యే సత్తి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోక పోతే ప్రజాగ్రహం తప్పదని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.సంతకాలు సేకరించిన పత్రాలను ఈ నెల 15 న జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని సత్తి చెప్పారు.తదుపరి 17 న పార్టీ అధ్యక్షులు, మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి గవర్నర్ కి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన పార్టీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, ఇంకా పార్టీకి చెందిన పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రా హిల్స్ స్నేహ మోడల్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీ స్నేహ మోడల్ స్కూల్ లో క్రిస్మస్ మాసం సందర్భంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, మురళి మోహన్, పోశెట్టిగౌడ్, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి కి ఉద్యోగులు వినతి పత్రం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి అనపర్తి/రామవరం):**
తమ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు.బుధవారం అనపర్తి మండలం రామవరం లో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లో ఉన్న మండల విద్యాశాఖ కార్యాలయం,ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు భద్రత, రెగ్యులర్,జీతాల పెంపు, ఆరోగ్య భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.

# సంస్థగతంగా బీజేపీ గెలుస్తుంది.

**– జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు కొప్పుల. రాజశేఖర్ రెడ్డి**



**తెలుగు వెలుగు : (వికారాబాద్ డిసెంబర్ -10)**
క్షేత్రస్థాయిలో పిఎం మోదీ బీజేపీ పార్టీ పై ప్రజలకు నమ్మకం ఏర్పడిండిందని వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల. రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్పల్లి మండలం సిరిపురం గ్రామము నందు, సర్పంచి అభ్యర్థి సోనీ నాగిరెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు కార్యకర్తల సహకారం తో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి అందరు మద్దతుగా నిలవాలని ఓటర్ల ను కోరడం జరిగింది. ఈ కార్యక్రంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు జి. శివరాజ్, ప్రధాన కార్యదర్శి రాయపల్లి మాధవి, కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేసిన అధికారుల సస్పెన్షన్

**– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



**తెలుగు వెలుగు: (వికారాబాద్ డిసెంబర్ 10)**
గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేసిన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.
బుధవారం బషీరాబాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్కచర్ల మండలానికి చెందిన పటేల్ చెరువు తండా చెందిన మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహనా, పెద్దేముల్ మండల్ ఎంపీపీఎస్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ లకు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులు గా నియమించడం జరిగింది. సదరు అధికారులు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున వారిని జిల్లా కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిసైడింగ్ అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం దాల్తాబాద్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు గా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. 1. వంగరి అఖిల్ 2.తన్వీర్ ఫాతిమా 3.రాజశేఖర్ 4. నాటికరూ నీలప్ప 5.తలారి పద్మమ్మ 6. కే .మౌనిక 7.విజయలక్ష్మి 8. కాల్ కొండి గోపి సాయి 9. పానుగంటి శారద 10.ఎండి ఆయుబ్ పాష 11. సిందే శ్రీనివాస రమేష్ 12. ఎక్కల్లి భీమయ్య 13. సబీహ సుల్తానా 14 ఇస్రా జాబిన్ లు ఎన్నికల విదు లకు గైరహజరు అయినందున వీరిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారి చేసారు.

# బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామాగ్రికి కట్టుదిట్టమైన భద్ర

**– ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా**



**తెలుగు వెలుగు: (వికారాబాద్ డిసెంబర్ 10)**
వికారాబాద్ జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఈరోజు బొంరాస్‌పేట్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ పర్యవేక్షణలో భాగంగా, ఎస్పీ పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డిలతో కలిసి ఎన్నికల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్ నిర్వహణ టీమ్స్ పని తిరును పరిశీలించిసారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి, కమ్యూనికేషన్ ప్లాన్‌పై చర్చించారు. పోలీస్ అధికారులకు మాట్లాడుతూ ప్రతి ఒక్క బ్యాలెట్ బాక్స్ పోలింగ్ సామగ్రి కేంద్రాలకు సురక్షితంగా చేరే వరకు తప్పనిసరిగా ఎస్కార్ట్ కల్పించి పర్యవేక్షించాలని ఆదేశించారు. రూట్ మొబైల్స్ పెట్రోలింగ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ , బందోబస్తులో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల పట్ల అప్రమత్తత అత్యవసర పరిస్థితులలో స్పందించాల్సిన తీరు పై సూచనలు ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంను మించిన 6 పథకాల హామీలు...

- కోలుకుందా సర్పంచ్ అభ్యర్థి ఆరు హామీలు అదుర్స్
- గతంలో నెరవేర్చాము మాట తప్పము మడమ తిప్పము



**తెలుగు వెలుగు (వికారాబాద్ డిసెంబర్ 10)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాము ఆరు గ్యారంటీలు అమలు పర్చడంలో నానా యాతన పడుతున్న విషయాన్ని ప్రతిపక్షాలు, స్వపక్షంలో కొందరు ఆరోపణలు గుప్పిస్తున్న సందర్భంగా సర్పంచు ఎన్నికల వేల ఓ గ్రామ సర్పంచ్ అభ్యర్థినీ విసిరిన సవాలు రేవంత్ రెడ్డి ఓలానను ఇరకటంలో పడేసే పరిస్థితులు నెలకొన్న సంఘటన బుధవారం జరిగింది. వివరాలలోకి వెళితే...వికారాబాద్ జిల్లా మొమిన్ పెట్ మండలం కోలు కుందా గ్రామంలో ఓటర్లకు "మన ఓటు మన భవిష్యత్తు" అని రాత పూర్వకంగా బంపర్ ఆఫర్ ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థి కరణం కీర్తి రామకృష్ణ ఆరు హామీలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఎన్నికల సమయంలో ఒట్టు పెట్టి గట్టు ఎక్కాక ఎక్కడ నుండి వస్తాయని వెటకారం మాట్లాడే నాయకులకు భిన్నంగా హామీలు ఇచ్చి గ్రామ ప్రజలను మోసం చేయకుండా రాతపూర్వకంగా ఒక బాండ్ పై ఆరు గ్యారెంటీలు రాసి ఇచ్చిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రకటన జిల్లా లోని అన్ని గ్రామాలలో చర్చకు దారితీసింది. తమ అమూల్యమైన ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తానని ఇల్లు ఇల్లు గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం కొన సాగిస్తున్నారు.

1.వివాహ కానుకగా 25,116/ రూపాయలు ఇస్తాను
2. నూతన గృహప్రవేశం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి కానుకగా 25, 116/ రూపాయలు
గ్రామములో పట్టా భూమిలేని నిరుపేదలకు నూతన గృహము నిర్మించుకొనుటకు 50 వేల రూపాయలు నగదు ఇవ్వగలను
3. గ్రామములో ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, బోర్డు పరీక్ష ఫీజును సర్పంచ్ కానుకగా కట్టడం జరుగును అదేవిధంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బోర్డ్ పరీక్షలు రాయడానికి ఎగ్జామ్ ప్యాడ్ (ఒకటి) కంపాక్స్ ( ఒకటి) బాల్ పెన్స్ ( రెండు ). పెన్ రిఫీల్స్ (3) పెన్సిల్( ఒకటి) ఎరైజర్ (ఒకటి) షాప్నర్ (ఒకటి )సర్పంచ్ కానుకగా ఇవ్వబడును, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వేరే గ్రామములో పరీక్షా సెంటర్ కు వెళ్లడానికి రవాణా సదుపాయం కొరకు కోలుకుందా గ్రామము నుండి పరీక్ష కేంద్రం వరకు తిరిగి పరీక్షా కేంద్రం నుండి గ్రామానికి రావడానికి రవాణా సదుపాయంతో పాటు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగును,
4.హిందూ మహిళలకు దసరా పండుగ కానుకగా చీరలు పంపిణీ, బతుకమ్మ పండుగ రోజున డీజే సదుపాయము లైటింగ్ భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది
ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ కానుకగా చీరలు పంపిణీ, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. క్రిస్టియన్ మహిళలకు క్రిస్మస్ పండుగ కానుకగా చీరలు పంపిణీ, కేక్ భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.
5.గ్రామంలోని బాలబాలికల మొదటి పుట్టినరోజుకు 5000 రూపాయలు ఆడపిల్ల పుష్పవతి అయితే 5000 రూపాయలు నూతన వస్త్రాదరణ ఎంతమంది పిల్లలకైనా ఒక్కొక్కరికి 5 వేల రూలపాయల చొప్పున ఇవ్వడం జరుగును
6.గ్రామములో మరణించిన వారికి అంత్యక్రియల నిమిత్తము ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగును.
అని ఒక భాండు పేపర్ పై రాతపూర్వకంగా రాసి గ్రామంలోని ఆలయంలో ప్రమాణం చేసి ఈ ఆరుగారింటిల హామి పత్రాన్ని గ్రామ ప్రజలకు ఇస్తున్నట్టు తెలిపారు.
గతంలో కూడా తమ కుటుంబం సర్పంచ్, ఎంపీటీసీగా పదవులు చేపట్టి తమ గ్రామంతో పాటు ఎంపీటీసీ పరిధిలోని ఐదు గ్రామాలలో పలుచోట్ల విగ్రహాల ఏర్పాటు గ్రామాల అభివృద్ధికి కూడా కొన్ని కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చామని గుర్తు చేశారు. ప్రభుత్వం నుండి వస్సే నిధులు అభివృద్ధికి ఖర్చు చేస్తామని, గెలిపించండి స్వంత డబ్బులు వెచ్చించి తాము ఇచ్చిన ఆరు పథకాలు గ్రామ ప్రజలు పొందవచ్చని, కాదనుకుంటే నిర్ణయాలు మీకే వదిలేస్తామని ప్రజల సమక్షంలో ప్రకటించారు.

## కాంగ్రెస్ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత.. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 10:**
కాంగ్రెస్ దూకుడు చర్యల వల్ల సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు.
42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

# శేరిలింగంపల్లి లో 19 డివిజన్లు


శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం


తెలంగాణ రాజ పత్రము
THE TELANGANA GAZETTE
PART–II EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY
No. 717] HYDERABAD, TUESDAY, DECEMBER 9, 2025.
NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS, Etc.
---x---
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
FORM I
(Rule 8)
DELIMITATION OF WARDS IN GREATER HYDERABAD MUNICIPAL CORPORATION PRELIMINARY NOTIFICATION.




- శేరిలింగంపల్లి నియోజక వర్గం లో జంట సర్కిళ్ల పరిధిలో 10 నుంచి 19 కి పెరిగిన డివిజన్లు...
- శేరిలింగంపల్లిలో గతంలో 10 డివిజన్లు...
- అదనంగా పెరిగినయ 12
- శేరిలింగం పల్లిలో మొత్తం డివిజన్లో 19
- శేరిలింగంపల్లి డివిజన్లో పునర్విభజన పూర్తి

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ ):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని 150 డివిజన్ల నుంచి 300 డివిజన్లకు విస్తరిస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్న విషయం విధితమే. అయితే సదరు డివిజన్లకు సంబంధించిన హద్దులు, పరిధిని వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ఆలోచనను పరిశీలించి అందులో సూచనలు లేదా అభ్యంతరాలు తెలపడానికి ప్రజలకు వారం రోజులు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిల్లోని డివిజన్ ల పరిస్థితిని పరిశీలిద్దాం.
శేరిలింగంపల్లి, చందానగర్ జంట సర్కిళ్ల పరిధిలోని డివిజన్ల స్వరూపం పూర్తిగా మారిపోయింది. శేరిలింగంపల్లి సర్కిల్ లో 3 చందానగర్ సర్కిల్లో 4 కలిపి గతంలో 7 కూకట్ పల్లి సర్కిల్ పరిధి మూడు . మొత్తం 10 ఉన్న ఈ పరిధి ఇప్పుడు కొత్తగ మరో 12 కలిసి 19 డివిజన్లుగా విస్తరించబడింది. గతంలో గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, హఫీజ్ పేట్, మియాపూర్,



మహానగరపాలక సమస్త కార్యాలయం

చందానగర్ డివిజన్లు, కూకట్పల్లి సర్కిల్ లో ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, భారతి నగర్, ఉండగా ఇప్పుడు అదనంగా నల్లగండ్ల, మసీద్ బండా, శ్రీరామ్ నగర్, అంజయ్య నగర్, హైటెక్ సిటీ, ఇజ్జత్ నగర్, మాతృశ్రీ నగర్, మదినగూడ, దీప్తి శ్రీనగర్, బికె ఎంక్లేవ్, మయూరి నగర్ ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పడనున్న మొత్తం 19 డివిజన్ల పరిధి హద్దులు పూర్తి చేశారు , ఏ ఏ కా లనీలు ఏ డివిజన్ల పరిధిలో ఉన్నాయో రేపటి సంచికల్లో పూర్తిగా వివరాలు పాఠకులకు అందించనున్నాము.

## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్‌నగర్ కాలనీలోని పోచమ్మ తల్లి గుడి వెనకాల వెంకట్రావు,సుజాత దంపతుల కుమారుడు వరుణ్ తేజ ఘంట స్వామి,కుమార్తె దీక్షిత అయ్యప్పస్వామి భక్తులు విశేష భక్తి శ్రద్ధలతో వర్రే నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి రామ్మోహన్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై భక్తులతో కలిసి అయ్యప్పస్వామి వారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా గురుస్వాములు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు , అశోక్ గురుస్వామి, మణికంఠ గురుస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆడబిడ్డ' నూ 'ఆశీర్వదించండి.

- అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తా

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్10:**
కిష్టంపేట గ్రామపంచాయతీ సర్పంచిగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని కిష్టంపేటను అభివృద్ధి చేస్తానని కిష్టంపేట బి ఆర్ ఎస్ మరియు యూత్ కమిటీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి గడ్డం స్వాతి మణికుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం కిష్టంపేట పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తన రింగు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా స్వాతి మణికుమార్ మాట్లాడుతూ తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని గ్రామ సమస్యలపై అవగాహన ఉందన్నారు.



ఊరు అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి పరిచే వారు ఉండాలని పంచాయతీ ఆలనా పాలన విషయంలో అవగాహన ఉందని ధీమా వ్యక్తం చేశారు. కిష్టంపేట పంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామ సమస్యలపై ప్రతినెల ప్రత్యేక సమావేశం, పంచాయితీ పాఠశాలల బలోపేతం, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి,ప్రతి వార్డులో



అభివృద్ధి కమిటీ, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామంలో వీధి దీపాలు అభివృద్ధి పనుల సమావేశాలు,ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, ప్రజలందరికీ ఆర్ వో ప్లాంట్ ద్వారా శుద్ధమైన నీరు అందించడం, అర్హులందరికీ ఆసరా పెన్షన్లు,ఇళ్ల మంజూరు చేయించి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆమె ఓటర్లకు హామీ ఇచ్చారు.అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని తను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని స్వాతి మణికుమార్ లు ప్రజలను కోరారు

## భూదేవి హిల్స్ షాలేం ఎవాంజెలికల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భుదేవిహిల్స్ లోని షాలేం ఎవాంజెలికల్ చర్చ్ లో బుధవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్ శ్యామ్ జాషువా మధిర ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యువనేత మాట్లాడుతూ క్రిస్మస్ సోదరులకు ఎంతో ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని అందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.



## ఘనంగా యువనేత రామ్మోహన్రావు జన్మదిన వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లికి చెందిన యువ నాయకుడు మాధవరం రామ్మోహన్ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రామ్మోహన్రావు జన్మదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావుని శాలువాతో వడ్డేపల్లి రాజేశ్వరరావు సన్మానించి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిజేసి విశేషంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు మరింత చేరువవుతూ ముందుకు సాగాలని ఆశీర్వదించారు.



## జన్మదిన శుభాకాంక్షలు మనోజ్

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 10:**
గోపాలానికి గోపికలలో గాడ ప్రేమ ఉన్న "రాద"లా ఆరాధనలో పూజలందుకునే ఆదిదేవుడు గణపతి లా నువ్వు నలుగురు గుర్తుపట్టిస్తాయికి ఎదిగేలా ప్రయత్నిస్తూ గమ్యం వైపు గట్టిగా గురిపెట్టి గెలిచి చూపిస్తూ మంచి గుణగణాలను గుణింతం చేస్తూ గుండెల్లో గుబాలించే గుప్పెడు సంతోషాలతో గుండె కంటే గొప్ప గుడి లేదు అని నిరూపిస్తూ ఆనంద ఆరోగ్య ఐశ్వర్యాలతో బంగారు భవిష్యత్తును నీకు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ మనోజ్ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు మీ అమ్మానాన్న



# గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

» ఆదరించి ఆశీర్వదించండి
» సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం
» కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే






**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని పెంబర్తి, నాగారం, సీతానాగారం, సుధనపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ..వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు.

పెంబర్తి గ్రామా అభివృద్ధికి కృషి చేస్తా...
పెంబర్తి గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తీగల తిరుపతి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి . గ్రామానికి పైలట్ ప్రాజెక్టు కింద 25 ఇందిరమ్మ శాంక్షన్ చేయించడం జరిగింది. ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు. 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు ప్రజా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గ్రామానికి ఒక కోటి రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేయించామన్నారు.. రైతులకు రెండు కోట్ల 45 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. పెంబర్తి కళు ళ మండవ నుంచి అంబాల రెడ్డి వాడ వరకు ఒక కోటి 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. పెంబర్తి నుండి గుంటూరు పల్లె వరకు ఒక కోటి రూపాయల నిధులతో బీటీ రోడ్ మంజూరు చేయమన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలను కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని గొప్ప సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు కావున గ్రామస్తులందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తీగలు తిరుపతి గారికి ఓటు వేసి భారీ మెజార్టీ గా గెలిపించాలన్నారు...

నాగారం గ్రామ సమగ్రాభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా...
నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సందరాజు లావణ్య – సంతోష్ ని భారీ మెజారిటీతో గెలిపితే గ్రామ అభివృద్ధికి నా సహకారంతో కృషి చేస్తాడు85 లక్షల నిధులు డ్రైనేజ్ మంజూరు మహిళా సంఘాలు భవనం, పల్లె దవాఖాన, పంట పొలాలకు రోడ్డు, ఎస్సీ కాలనీ రోడ్డు, భూమాత ద్వారా భూసమస్యలు పరిష్కారం చేస్తా నాగారం గ్రామం పెద్ద గ్రామం అని ఇప్పటికే 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశా మన అభ్యర్థిని గెలిపియండి మరొక 50 ఇండ్లు కేటాయిస్తా మన ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డకు ఆత్మగౌరవం గా ఉండాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరలు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఓరువలేక తప్పుడు కూతలు కురుస్తున్నారు దయచేసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సందరాజు లావణ్య – సంతోష్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు.

సుధనపల్లె గ్రామ సమగ్ర అభివృద్ధి కృషి చేస్తా..
సుధనపల్లె కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తిక్క మాధవి – ప్రశాంత్ ని భారీ మెజారిటీతో గెలిపితే గ్రామానికి మరింత నిధులు మంజూరు చేపిస్తా అలాగే మరొక 30 ఇండ్లు కేటాయిస్తా మన ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డకు ఆత్మగౌరవం గా ఉండాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరలు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఓరువలేక తప్పుడు కూతలు కురుస్తున్నారు దయచేసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తిక్క మాధవి – ప్రశాంత్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు..

సీతానాగారం గ్రామానికి బస్ సౌకర్యం కల్పిస్తా....
కూకట్ల సునీత – రమేష్ గారిని భారీ మెజారిటీతో గెలిపితే గ్రామాన్ని మరింత అభివృద్ధి జరుగుతుంది అలాగే 2 సం. కాలంలో 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం, సుమారు 1 కోటి రూపాయలతో బిటి రోడ్డు నిధులు మంజూరు చేశాను. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 14 లక్షలు రోడ్ల డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు కేటాయించ అలాగే గ్రామంలో పలు అంతర్గత రోడ్లు, బస్ సౌకర్యం, గ్రామంలోని పలు సమస్యలు అన్నింటినీ త్వరితగతన చేయిస్తా అలాగే రెవెన్యూ గ్రామంగా మార్చేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మరొక 20 ఇండ్లు కేటాయిస్తా మన ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డకు ఆత్మగౌరవం గా ఉండాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరలు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఓరువలేక తప్పుడు కూతలు కురుస్తున్నారు దయచేసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూకట్ల సునీత – రమేష్కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
5

# నిత్యావసరాల ధరలు, నాణ్యత నియంత్రణపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నాణ్యత నియంత్రణలో లోపాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన వస్తువులు సరైన ధరకే, ప్రమాణాలతో అందేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. ధరల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా నిత్యావసరాలు న్యాయమైన ధరలకు విక్రయించబడుతున్నాయో లేదో కేంద్రం ఎలా పర్యవేక్షిస్తుందో వివరించాలని కోరారు. అలాగే వాణిజ్య దుకాణాల తనిఖీలు, నాణ్యత నియంత్రణ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార %-% పొదుపు పంపిణీ శాఖ సహాయమంత్రి బి.ఎల్. వర్మ సమాధానమిస్తూ



దేశవ్యాప్తంగా 575 కేంద్రాల నుంచి రోజూ 38 కీలక ఆహార పదార్థాల ధరలను సేకరించి ప్రైస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ ద్వారా కేంద్రానికి అప్‌లోడ్ చేస్తున్నట్టు వివరించారు. దీంతో మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను సమయానికి గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్%–%2006 ప్రకారం ప్రతి న్యాయధరక దుకాణం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పొందాలని గుర్తుచేశారు. పరిశుభ్రత, శానిటేషన్‌పై 2011లో రూపొందించిన నియమావళి ప్రకారం దుకాణాలు నిబంధనలు పాటించాల్సిందేనని చెప్పారు. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఎఫ్.ఎస్. ఎస్.ఏ.ఐ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రాంతీయ కార్యాలయాల సహకారంతో క్రమం తప్పకుండా తనిఖీలు, సర్వేలెన్స్, యాదృచ్ఛిక నమూనాల సేకరణ నిర్వహిస్తూ నాణ్యతను నిర్ధారిస్తోందని మంత్రి చెప్పారు. ప్రజలకు న్యాయమైన ధరలకే సరుకులు, నాణ్యమైన ఆహార పదార్థాలు అందాలంటే పర్యవేక్షణలో పారదర్శకత అవసరమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. కేంద్రం స్పష్టమైన వ్యవస్థలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు.

# ఎన్ఐటి వరంగల్ క్యాంపస్ లో తొలి జెన్ జీ థీమ్ పోస్టాఫీసు ప్రారంభం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
తెలంగాణలో తొలి జెన్ జీ థీమ్ పోస్టాఫీసు ను బుధవారం ఎన్.ఐ.టి. వరంగల్ క్యాంపస్ లో ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి డైరెక్టర్ ఎన్.ఐ.టి. వరంగల్ ఎమ్మెస్ సుమిత అయోధ్య ఐ పీ ఓ ఎస్, పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ సమక్షం లో ప్రారంభించారు. నూతనంగా డిజైన్ చేసిన ఈ జెన్ జీ థీమ్ పోస్టాఫీసు ఆకర్షణీయమైన ఇంటీరియర్స్ తో పాటు పార్సిల్ బుకింగ్ బ్యాంకింగ్ సేవలు క్యూఆర్ ఆధారిత చెల్లింపులు ఇన్సూరెన్స్ ఆధార్ విద్యార్థులకు ప్రత్యేక రాయితీలతో స్పీడ్ పోస్ట్ సేవలు వంటి విభిన్న సేవలను వైఫై తో కూడిన ఇంటరాక్టివ్ వాతావరణం లో అందిస్తోంది. ఈ సందర్భంగా క్యాంపస్ అవుట్ రీచ్ కార్యక్రమం కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఎన్.ఐ.టి. వరంగల్ క్యాంపస్ ఫ్యాకల్టీ సిబ్బంది, విద్యార్థులు బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ స్పీడ్ పోస్ట్, ఆధార్ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ మెహతా, రిజిస్ట్రార్, ఎన్.ఐ.టి. వరంగల్ నరేంద్రబాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హన్మకొండ డివిజన్ ఎన్.ఐ.టి. వరంగల్ ఫ్యాకల్టీ సభ్యులు సిబ్బంది, విద్యార్థులు, హన్మకొండ డివిజన్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం



» ఊరును ఆగం చేసుకోవద్దు.... ఓటుతో బాగుచేసుకోవాలి..
» మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది
» గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, గ్రామ అభివృద్ధి కోసం పని చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం ఐనవోలు, ధర్మసాగర్ మండలాలలోని గర్నేపల్లి, వెంకటాపూర్, మల్లక్ పల్లి, ధర్మాపురం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు. మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని, మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఐనవోలు మండలంలోని గర్నేపల్లి, వెంకటాపూర్ గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదని అందుకు మీరు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గబ్బేట రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. గర్నేపల్లి గ్రామంలో 25లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. వెంకటాపూర్ గ్రామానికి రెండో విడతలో 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మారపల్లి సురేష్ ను గెలిపిస్తే 3నెలల్లో కోటి రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు.

ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి, ధర్మాపురం గ్రామాలకు కాలువ పనులు పూర్తి చేసి గోదావరి జలాలతో చెరువులు నింపి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరి మాయ మాటలు నమ్మవద్దని వాళ్ళ మాటలు నమ్మి ఊరుని ఆగం చేసుకోవద్దని, పని చేసే వారికీ ఓటు వేసి ఊరును బాగు చేసుకోవాలని సూచించారు. మల్లక్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు లత ను గెలిపిస్తే రెండో విడతలో 40ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, గ్రామానికి కావాల్సిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు మంజూరు చేస్తానని అలాగే ధర్మపురంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునిగాల మమతను గెలిపిస్తే 30ఇందిరమ్మ ఇల్లు, 30లక్షల సిసి రోడ్లకు మంజూరు ఇస్తానని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలో మానవహక్కుల దినోత్సవం వేడుకలు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
శాతవాహన యూనివర్సిటీ లా విభాగం ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. మానవ హక్కుల విశ్వ ప్రకటన (యు డి హెచ్ ఆర్) స్ఫూర్తిని విద్యార్థులలో నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, డా. సుజాత విచ్చేసి ప్రసంగించారు. ?సీనియర్ అధ్యాపకులతో పాటు, లా మరియు ఇతర విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు, లా, ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?డా. సుజాత మాట్లాడుతూ.. "ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించడం చాలా ముఖ్యం. న్యాయ విద్యార్థులు ఈ రంగంలో భవిష్యత్తు నాయకులుగా, సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పాటుపడాలి" అని ఉద్ఘాటించారు. ?ఈ సందర్భంగా విద్యార్థులు మానవ హక్కులు, లింగ సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్లు, లఘు నాటికలు ప్రదర్శించారు. ?లా ఇతర ఫ్యాకల్టీ సభ్యులు మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై తమ వంతు సందేశాలను అందించారు. ?యూనివర్సిటీ శాతవాహన యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ సమన్వయంతో, లా విభాగం అధ్యాపకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకలు విద్యార్థులలో మానవతా విలువలు, సామాజిక బాధ్యత పట్ల చైతన్యాన్ని పెంచాయని నిర్వాహకులు తెలిపారు.

# ఎన్నికల వ్యయం పై అవగాహన సదస్సు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 10**
గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల వ్యయం పై అవగాహన సదస్సును హనుమకొండ జిల్లాలోని నడికూడ, దామెర, శాయంపేట మండలాల్లో బుధవారం నిర్వహించారు. దామెరలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు జిల్లా ఎన్నికల పరిశీలకులు దేవేందర్, ఎంపీడీవో కల్పన, ఇతర అధికారులు పాల్గొని అభ్యర్థులకు



ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు. శాయంపేట, నడికూడ లలో ఎంపీడీవోలు ఫణి చంద్ర, రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొని ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

# ఆదిలాబాద్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**తెలుగు వెలుగు ఆదిలాబాద్,డిసెంబర్10**
ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. జైనథ్ మండలం తరోడ సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. మృతులను ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్ వాసులుగా గుర్తించారు. మహారాష్ట్రకు మేస్త్రీ పనికి వెళ్లి తిరిగి కారులో వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు.

# ఘనంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు , అంబర్ పేట :**
అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్ ఇ. విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పటేల్‌నగర్ చౌరస్తాలో సీజన్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పేదలకు మందులు పంపిణీ చేశారు.
ఉదయం వెంకటేష్ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గోశాలలో ఆవులకు ధాన్యం అందజేశారు. బాగ్ అంబర్‌పేటలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోర శ్రీరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప స్వాముల కోసం భిక్ష కార్యక్రమం కూడా జరిగింది.
ఎమ్మెల్యే వెంకటేష్, ఆయన సతీమణి పద్మ దేవాలయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించారు.

# ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి

## - మాల సంఘాల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేర బాలకిషన్.

**తెలుగు వెలుగు , ఎల్బీనగర్**
ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని.. ఎస్సీలలోని 59 కులాలకు సమానంగా న్యాయం చేయాలని.. జీవో నెంబర్ 99 ని వెంటనే రద్దు చేయాలని మాల సంఘాల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేర బాలకిషన్ అన్నారు. బుధవారము ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మాల విద్యార్థులకు రోస్టర్ విధానం వల్ల పూర్తి అన్యాయం జరుగుతుందని గత ఏడాదికాలంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మాల సంఘాల జేఏసీ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల మీద కక్షగట్టి అణచివేయాలని చూస్తున్నారు అని అన్నారు . ముఖ్యంగా ఓ యు హంస అధ్యక్షులు నామా సైదులు,



మాల సంఘాల జేఏసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు మాదాసు రాహుల్ లను రాత్రి అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

అరెస్టు చేసిన మాల సంఘాల జేఏసీ నాయకులను బేషరతు గా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. మాలలతో పెట్టుకుంటే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని బాలకిషన్ హెచ్చరించారు.గతంలో ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మరొకసారి ఉస్మానియా కి వచ్చినప్పుడు ఎవరిని కూడా అరెస్టు చేయవద్దని నీతి వచనాలు చెప్పారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయం ల లో ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా 30 లక్షల మందికి పైగా ఉన్న మాల సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడానికి ప్రయత్నాలు చేస్తుంటే. మాలలు చేస్తున్న ధర్మ పోరాటాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి చూస్తున్నారని అన్నారు.గతంలో ముఖ్యమంత్రి కాకముందు ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దతుగా వేలాదిమంది విద్యార్థులతో "జన జాతర " సమావేశం పెట్టి ఒక బలమైన నాయకుడిగా తయారుచేసిన ఓయూ మాల విద్యార్థులను మర్చిపోవద్దని, ముఖ్యమంత్రి పదవులు శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణలో మాల సమాజం అభివృద్ధి చెందాలంటే 1000 కోట్లతో మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేక రోజులుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని బాలకిషన్ ప్రభుత్వాన్ని కోరారు.

# పట్టుదల ఉన్నచోట విజయాలు వరిస్తాయి: కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

**తెలుగు వెలుగు , మన్సూరాబాద్**



పట్టుదల ఉన్నచోట విజయాలు వరిస్తాయి అని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కు సెలెక్ట్ అయిన నల్ల క్రాంతి రెడ్డి నీ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు..
శివాజీ క్రికెట్ కోచింగ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రతిభావంతురాలు మన్సూరాబాద్ నివాసి నల్ల క్రాంతి రెడ్డి ప్రతిష్ఠాత్మక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం ముంబై ఇండియన్స్ టీమ్‌లో ఎంపిక కావడం మన ప్రాంతం మొత్తం గర్వపడే సంఘటనగా నిలిచిందని
అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తి చూపే రంగాల్లో ఒత్తిడి లేకుండా ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు.
ఆటలో మంచి ప్రదర్శన కనబరిచి ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేసి, శివాజీ క్రికెట్ అకాడమీ మార్గదర్శకత్వంలో యువ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నందుకు కోచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మహిళా క్రికెటర్ నల్ల క్రాంతి రెడ్డి రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో శివాజీ క్రికెట్ కోచింగ్ అకాడమీ కోచ్ శివకుమార్ గౌడ్, గుర్రం తిరుమల్ రెడ్డి, మహిళా క్రికెటర్ తల్లి రాణి పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీతో భారీగా పెరగనున్న ఉద్యోగాలు : కె ఎల్ ఆర్

**- గ్లోబల్ సమ్మిట్ కు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు**
**- సమ్మిట్ ప్రాంగణాన్ని ప్రజలు, నాయకులు వీక్షించవచ్చు**

**తెలుగు వెలుగు . మహేశ్వరం :**
మహేశ్వరం కాంగ్రెస్ శ్రేణులు ఫ్యూచర్ సిటీకి రండి వ్యాపార దిగ్గజాలకు 330ఫీట్ల రోడ్డు మ్యాప్ ను చూపిన కిచ్చెన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 అనుకున్న దాని కంటే ఎక్కువ సక్సెస్ అయిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.
అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఫ్యూచర్ సిటీకి రావటం తెలంగాణ ప్రజలు, మహేశ్వరం నియోజకవర్గం అదృష్టంగా భావిస్తున్నట్లు కె ఎల్ ఆర్ తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరూ. నాయకులు మూడ్రోజులు




పాటు సదస్సు ప్రాంగణాన్ని తిలకించవచ్చని చెప్పారు.సమ్మిట్ కు సహకరించిన రాజకీయ పార్టీలు, ప్రజలు, నాయకులు, పోలీసులు, ఉన్నతాధికారులు, మున్సిపల్ సిబ్బంది, కూలీలకు ప్రత్యేక ధన్యవాదాలు లక్ష్మారెడ్డి తెలిపారు. రెండు రోజులలో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎం ఓ యు లు కుదిరాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా స్థానిక యువతీయువకులకు



వస్తాయని కిచ్చెన్న హర్షం వ్యక్తం చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి విజన్ 2047తో పర్యాటకం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, ఐటీసెక్టార్, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు గణనీయమైన అభివృద్ధి చెందుతాయని కే ఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# చార్మినార్ జోన్ మాకొద్దని ఆగ్రహిస్తున్న కాలనీ వాసులు

**- సమిష్టిగా పోరాడి మన ప్రాంతాన్ని కాపాడుకుందాం శ్రీరాములు అందెల**

**బడంగ్ పేట్, డిసెంబర్ 10 (తెలుగు వెలుగు):**
బడంగ్ పేట్ కార్పొరేషన్ ను సౌత్ సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ గుర్రంగూడ 6వ డివిజన్, 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గుర్రంగూడలోని వివిధ కాలనీ వాసులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు...ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ



సందర్భంగా కాలనీవాసులు తమ ఆవేదనను శ్రీరాములుతో వ్యక్తపరుస్తూ ఎట్టి పరిస్థితుల్లో బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని దాని కొరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు విలీనానికి వ్యతిరేకంగా కాలనీవాసులందరూ తమ సంతకాలను చేసి కార్పొరేటర్లకు అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా మన ప్రాంతం కొరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని మీ యొక్క సూచనలను అభిప్రాయాలను తీసుకునేందుకే ఈ సమీక్ష సమావేశం నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ప్రకటించేదాకా సమిష్టిగా పోరాడుదామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బిజెపి సీనియర్ నాయకులు జంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## - జడ్జి హిమబిందు



**ఎల్బీనగర్, డిసెంబర్ 10 (తెలుగు వెలుగు):**
న్యాయశాస్త్రం అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఇబ్రహీంపట్నం ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎం. హిమబిందు అన్నారు. చైతన్యపురిలోని తెలంగాణ గురుకుల మహిళ న్యాయ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.మానస ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు.తమ ఉపన్యాసంతో న్యాయ విద్యార్థులకు మానవహక్కుల ప్రాధాన్యత న్యాయపరంగా ఏ విధమైన చర్యలు చేపట్టవచ్చునని వివరించారు. మానవ హక్కుల గురించి విద్యార్థులు స్కిట్లు, పాటలు, నృత్య ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. కవిత, కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ హవా

**- పోలింగ్ కు ముందే పంచాయతీల్లో చైతన్యం**
**- పేదల సంక్షేమం, పల్లెల అభివృద్ధే లక్ష్యం**
**కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం**

**తెలుగు వెలుగు . మహేశ్వరం :**
మహేశ్వరం జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. గ్రామాల అభివృద్ధే హస్తం పార్టీ లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అట్టడుగు వర్గాలకే రాజ్యాధికారమని నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.కే ఎల్ అర్ నాయకత్వంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ దూసుకెళ్తుంది.
మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండా, కందుకూరు మండలం దాసర్లపల్లి తండా, సార్లరావులపల్లి, దావుద్ గూడ తండాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలిపిన అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు.
ఉప్పుగడ్డ తండా సర్పంచ్ గా రాజు నాయక్, దాసర్లపల్లి తండా సర్పంచ్ గా శంకర్ నాయక్, సార్లరావులపల్లి



సర్పంచ్ గా విస్తావత్ శ్రీను నాయక్, దావుద్ గూడ తండా సర్పంచ్ ముదావత్ హనుమంతులు ఏకగ్రీవం అయ్యారు.ఏకగ్రీవం అయిన సర్పంచ్ అభ్యర్థులకు కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మహేశ్వరం,కందుకూరు మండల ప్రజలు

**చైతన్యవంతులు : కే ఎల్ అర్**
మరో మూడేళ్ల పాటు గ్రామాల అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని కే ఎల్ అర్ అన్నారు. ఈనెల 17న జరిగే ఎన్నికల్లోనూ తిరుగులేని మేజార్టీతో కాంగ్రెస్ తరపున నిలబెట్టిన అభ్యర్థులు విజయం సాధిస్తారని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీజేపీ.బి అర్ ఎస్ కు అభ్యర్థుల కరవు: కాంగ్రెస్**
గ్రామాల్లో సరైన సర్పంచ్, వార్డు సభ్యులు లేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ పొత్తులు, కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలే నాంది పలుకుతాయని మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు తెలిపారు.

# తిరుమలలో దుపట్టా మోసం

**- దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి**
**- విరుద్దంగా వ్యవహరించిన నాటి మండలి**
**- మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను నాలుగు డివిజన్లుగా విభజించాలి రామిడి రామిరెడ్డి

**బడంగ్ పేట్, డిసెంబర్ 10 (తెలుగు వెలుగు):**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 32 డివిజన్లను జిహెచ్ఎంసి విలీన ప్రక్రియపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ, ప్రస్తుత డివిజన్‌ల కేటాయింపు ప్రజలు, ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా జరిగిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం ఏర్పాటు చేసిన 3 డివిజన్లలో ఓటర్ల సంఖ్య ఇలా ఉంది..నాదర్గుల్ డివిజన్ 57%-% 65,000 ఓటర్లు బడంగ్పేట్ డివిజన్ 61 %-% 40,000 ఓటర్లు బాలాపూర్ డివిజన్ 62%-% 30,000 ఓటర్లు..అయితే 65,000 ఓటర్లున్న నాదర్గుల్ డివిజన్‌ను ఒక్క డివిజన్‌గా



ఉంచడం అన్యాయం అవుతుందని, ఏ పద్ధతి ఏ నిష్పత్తి ప్రకారంగా విభజించారు అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.57 వ డివిజన్‌ను రెండు భాగాలుగా విభజించి సమన్యాయం చేయాలని రామిడి రామిరెడ్డి కోరారు.ఈ మేరకు తమ వినతిపత్రాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, అర్జున్, వంగేటి లక్ష్మారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, గుండు జి. రఘునందన్ చారి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, ముత్యం రెడ్డి, సత్తిరెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, సాంబశివ కుమార్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, పాండు, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాలు - ప్రకృతి ప్రసాదించిన వరాలు

**డిసెంబర్ 11: ప్రపంచ పర్వత దినోత్సవం**

పర్వతాలు భూమి మొత్తం భూభాగంలో దాదాపు 24% నుండి 27% వరకు ఆక్రమించి, భారతదేశ మొత్తం భూభాగంలో 30% ఆక్రమించాయి. అనేక కారణాల వలన ఈ సహజ కవచాలైన పర్వత సహజ వనరులు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. ప్రపంచ జనాభాలో సుమారు 15 శాతం మంది ప్రజలు పర్వత ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. ఈ ఒక్క విషయం పర్వతాల ప్రాముఖ్యతను మనకు తెలియజేస్తుంది. పర్వతాల పరిరక్షణ, వాటిలోని జీవవైవిధ్యం, మరియు పర్యావరణ వ్యవస్థల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 11వ తేదీన అంతర్జాతీయ పర్వత దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ మౌంటైన్ డే) జరుపుకుంటారు. 2025 అంతర్జాతీయ పర్వత దినోత్సవం (ఇంటర్నేషనల్ మౌంటైన్ డే) యొక్క థీమ్ "పర్వతాలు మరియు అంతకు మించి నీరు, ఆహారం మరియు జీవనోపాధికి హిమానీనదాలు ముఖ్యమైనవి", ఇది 2025ని అంతర్జాతీయ హిమానీనదాల సంరక్షణ సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సమయంలో వేగంగా హిమానీనదాలు కరుగడం, వాతావరణ ప్రభావాలు మరియు ఈ కీలకమైన మంచినీటి వనరులు మరియు పర్వత సమాజాలను రక్షించడానికి అత్యవసర చర్య తీసుకోవలసిన అవసరాన్ని ప్రముఖ్యతను తెలియచేస్తుంది.

పర్వతాల ఆవిర్భావం: ఒక అద్భుత ప్రక్రియ భూమి చల్లబడే క్రమంలో సంభవించిన భౌగోళిక మార్పుల ఫలితంగా పర్వతాలు ఏర్పడ్డాయి. భూమి ఉపరితలం మొదట్లో ద్రవ రూపంలో, వాయు రూపంలో ఉండే పదార్థాలతో కూడిన ఒక అగ్నిగోళం. సుమారు 200 కోట్ల సంవత్సరాల క్రితం ఈ గోళం చల్లబడి, ఉపరితలం గట్టిపడటం ప్రారంభించింది. ఈ గట్టి పొర కింద అత్యంత వేడి ద్రవ రూపంలోని పదార్థాలు ఉన్నాయి.
భూమి చల్లబడి కుంచించుకుపోయే (కాంట్రాక్షన్) ప్రక్రియలో, ఉపరితలంపై ఉన్న సుమారు 20 కిలోమీటర్ల మందపాటి గట్టి పొరలో ముడతలు ఏర్పడ్డాయి. గ్రానైట్ ఫలకాలతో ఏర్పడిన ఈ ఉపరితల పొర, ఒత్తిడికి గురైనప్పుడు ధనుస్సుల్లాగా వంగి, కొన్ని ప్రాంతాలు పైకి లేచాయి. ఈ ఫలకాలు ముడుచుకుపోయి, పగిలి, నెర్రెల రూపంలో విచ్ఛిన్నం చెందాయి. ఈ వంగిన, విరిగిన శిలా భాగాలే భూమి పైకి పొడుచుకు వచ్చి పర్వతాలుగా రూపుదిద్దుకున్నాయి. పర్వతాల ఉపయోగాలు, ప్రాముఖ్యత పర్వతాలు కేవలం భౌగోళిక నిర్మాణాలు మాత్రమే కావుబీ అవి మానవ మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు మూల స్థావరాలు.

పర్వతాలు - జీవవైవిధ్యం: పర్వతాలు ప్రపంచ జనాభాలో సగం మందికి పైగా ప్రజలకు జల వనరుల రూపంలో మంచినీటిని అందిస్తున్నాయి.



మన దేశంలోని అనేక జీవ నదులు (ఉదాహరణకు, గంగా, యమునా) పర్వతాలలోనే జన్మించాయి. ఇవి మేఘాలకు అడ్డంకిగా నిలిచి, వర్షాలు కురవడానికి ముఖ్య కారణంగా తగినంత వర్షపాతనికి ఊతమిస్తున్నాయి. భూగర్భ జలాన్ని పెంచుతూ జీవకోటి మనుగడకు తోడ్పడుతున్నాయి. పర్వత శ్రేణులు అనేక రకాల వృక్ష, జంతు జాతులకు ఆవాసాలుగా ఉంటూ అపారమైన జీవవైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి. చారిత్రక, భౌగోళికంగా పర్వతాలు దేశాలకు సహజసిద్ధమైన రక్షణ కవచాలుగా నిలిచాయి. ఆది మానవుని కాలం నుంచి అనేక నాగరికతలకు పర్వతాలు ఆలవాలమై, మన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నాలుగా నిలిచాయి.

సవాళ్లు మరియు పరిష్కారాలు: "స్థిరమైన భవిష్యత్తు కోసం పర్వత పరిష్కారాలు – ఆవిష్కరణ, అనుసరణ, యువత మరియు అంతకు మించి" అనేది 2024 అంతర్జాతీయ పర్వత దినోత్సవం యొక్క థీమ్. ఈ థీమ్ పర్వతాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోవడానికి తక్షణ చర్యలు అవసరమని నొక్కి చెబుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ మార్పు జరిగి పర్వతాలపైన ఉన్న మంచు దిబ్బలు వేగంగా కరిగిపోతున్నాయి. ఇది దిగువ ప్రాంతాల్లోని కోట్ల మంది ప్రజల మంచినీటి సరఫరాపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. బాహ్య కుత్రిమ కాలుష్యం వలన వాతావరణ కాలుష్యం, సహజ వనరుల విచక్షణారహిత వినియోగం పర్వత ప్రాంత ప్రజల మనుగడను కష్టతరం చేస్తోంది. మానవ అవసరానికి మించి స్వార్థ మానవ మానవ జోక్యం వలన గ్రానైట్ వంటి ఖనిజ సంపద కోసం పర్వతాలను తవ్వడం, వాటి సహజ రూపాన్ని దెబ్బతీయడం వల్ల పర్యావరణ సమతుల్యతకు, వాటర్ షెడ్ల పునాదులకు ప్రమాదం ఏర్పడుతోంది. ఈ అంశం ప్రస్తుతం చాలా



ముఖ్యమైనది మరియు సమకాలీన పర్యావరణ సమస్యల్లో ఒకటి పరిగనించి సమస్య పరిష్కారమార్గం చూసుకోవాలి.

పర్వతాలు, గుట్టల ఆక్రమణ మరియు సహజత్వానికి ముప్పు: పర్వతాలు, గుట్టలు ఏ విధంగా ఆక్రమణలు, పోడు వ్యవసాయం, మైనింగ్ వంటి కార్యకలాపాల వల్ల తమ సహజత్వాన్ని కోల్పోతున్నాయో పరిశీలన చేసుకోవాలి. అది ఎలాగంటే పర్వతాలు, గుట్టలు కేవలం ప్రకృతి సౌందర్యం మాత్రమే కాదు, అవి జీవవైవిధ్యానికి, జలవనరులకు, పర్యావరణ సమతుల్యతకు కేంద్రాలు. కానీ, మానవ కార్యకలాపాల వల్ల ఇవి తీవ్రమైన ఆక్రమణకు, విధ్వంసానికి గురవుతున్నాయి. ఆక్రమణలు (ఎంక్రోచ్మెంట్స్) పర్వతాలు, గుట్టల భూములను ఆక్రమించడం అనేక రూపాల్లో జరుగుతోంది. నివాస ప్రాంతాల విస్తరణ దిశగా పెరుగుతున్న జనాభా అవసరాల కోసం పట్టణాలు, గ్రామాలు పర్వతాల వైపు విస్తరిస్తున్నాయి. గుట్టల వాలుపై ఇళ్ళు, కాలనీలు నిర్మించడం వల్ల సహజ వాలు (స్లోప్) మారిపోయి, కొండచరియలు విరిగిపడే (ల్యాండ్స్లయిడ్స్) ప్రమాదం పెరుగుతుంది. అనేక అధికారిక, అనధికార నిర్మాణాల రూపాలలో రిసార్టులు, హెూటళ్లు, వినోద కేంద్రాలు, రోడ్ల నిర్మాణాల కోసం గుట్టలను చదును చేయడం లేదా వాటిని ఆక్రమించడం జరుగుతోంది. దీనివల్ల సహజ పారుదల వ్యవస్థ (డ్రైనేజీ సిస్టం) దెబ్బతిని వరదలు వచ్చే అవకాశం పెరుగుతుంది. గైర్హాజరు వ్యవసాయం (నాన్-లోకల్ ఫార్మింగ్) రూపంలో మైదాన ప్రాంత ప్రజలు లాభాల కోసం గుట్టల భూములను ఆక్రమించి, భారీ ఎత్తున తోటల పెంపకం లేదా ఇతర పంటలు వేయడం. పోడు వ్యవసాయం (షిఫ్టింగ్ కల్టివేషన్ లేదా ఝూమ్ కల్టివేషన్) రోజు రోజుకు పెరిగిపోతోంది. పోడు వ్యవసాయం అనేది ప్రధానంగా అటవీ ప్రాంతాల్లోని గిరిజనులు తమ సంప్రదాయ అవసరాల కోసం చేసే ఒక పద్ధతి. అయితే, ఇది నియంత్రణ లేకపోవడం వల్ల పర్వతాలకు హాని కలిగిస్తోంది. ముఖ్యంగా పోడు విధానంలో గిరిజనులు ఒక పర్వత ప్రాంతాన్ని ఎంచుకుని, అక్కడ అడవులను నరికి, కాల్చివేసి, ఆ బూడిదను ఎరువుగా వాడుతూ కొంతకాలం పంటలు పండిస్తారు. ఆ తర్వాత భూసారం తగ్గితే, ఆ ప్రాంతాన్ని వదిలి మరో కొత్త ప్రాంతానికి మారతారు.

లిపర్వతాల సహజత్వానికి పొంచివున్న ముప్పు: పోడు కోసం అడవుల నరికివేత (డెఫారెస్టేషన్), చెట్లు నరికి కాల్చడం వల్ల పర్వత ప్రాంతంలోని అడవులు వేగంగా అంతరించిపోతున్నాయి. భూక్షరం (సాయిల్ ఏరోషన్) పెరిగి భూసార క్షీణత పెరుగుతుంది. చెట్లు లేకపోవడం వల్ల, వర్షపు నీరు మట్టిని నేరుగా కొట్టుకుపోతుంది. పర్వత వాలుపై ఈ క్రమం వేగంగా జరిగి, భూసారం పూర్తిగా కోల్పోవడం జరుగుతుంది. జీవవైవిధ్యం నష్టం ఎక్కువగా జరుగుతూ అడవులు నశించడం వల్ల ఆ ప్రాంతంలోని వృక్ష, జంతు జాతులు (ఫ్లోరా అండ్ ఫౌణ) తమ ఆవాసాలను కోల్పోయి



అంతరించిపోతాయి. మైనింగ్ (మైనింగ్) అక్రమ పెర్మిషన్స్ తో
పర్వతాలు, గుట్టలు ఖనిజ సంపదకు నిలయాలుగా ఉన్న ఈ సహజ గుట్టలు ఆక్రమించి భూమీద నే కాకా భూమిలోపలి వరకు తోవ్వబడుతున్నాయి. ఈ ఖనిజాల కోసం భారీ స్థాయిలో జరిగే మైనింగ్ కార్యకలాపాలు అత్యంత విధ్వంసకరమైనవి. అయితే ఈ తవ్వకాల ఉద్దేశం ఏమిటంటే గ్రానైట్, క్వార్ట్జ్, సున్నపురాయి, మొరం (గ్రావెల్) ఇసుక, బాక్సయిట్, ఇనుము వంటి ఖనిజాలను, రాళ్ళను తవ్వేందుకు మైనింగ్ జరుగుతుంది. గుట్టలను భారీ యంత్రాలతో, డైనమైట్లతో పేల్చివేయడం విధానం ద్వారా వాటి సహజ ఆకారాన్ని, నిర్మాణాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తారు.



గుట్టలు అదృశ్యం – సహజత్వానికి ముప్పు మైనింగ్ వల్ల గుట్టలు పూర్తిగా చదును చేయబడి లేదా పెద్ద లోయలుగా మారి అదృశ్యమవుతాయి. ఈ ప్రకృతి విరుద్ధ చర్యల వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి మైనింగ్ కారణంగా గాలి కాలుష్యం (ధూళి వల్ల) మరియు శబ్ద కాలుష్యం పెరుగుతాయి. జల వనరుల విధ్వంసం మైనింగ్ వల్ల భూగర్భ జలాల నిల్వలు దెబ్బతిని, ఆ ప్రాంతంలోని బావులు, బోర్లలో నీటి మట్టం తగ్గిపోతుంది. నదులు, వాగులలో పూడిక (సిల్టేషన్) పెరిగి, వాటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడుతుంది. పైన పేర్కొన్న అన్ని కార్యకలాపాల వల్ల పర్వతాలు, గుట్టలు తమ సహజత్వాన్ని అనేక విధాలుగా కోల్పోతాయి. సహజ ఆకారం మార్పు రూపంలో మైనింగ్, నిర్మాణాలు గుట్టల సహజ రూపాన్ని మార్చి, వాటిని వికృతంగా మారుస్తాయి. ఆ పరిసరాల్లో వృక్ష సంపద నష్టం పోడు, ఆక్రమణల వల్ల పచ్చదనం పోయి, భూమి బీడుగా మారుతుంది. ఈ కారణాలవలన జీవావరణ సమతుల్యత విచ్ఛిన్నంతో వృక్షాలు, జంతువులు, సూక్ష్మజీవులు, నేల మరియు నీటి మధ్య ఉన్న సహజ సమతుల్యత దెబ్బతింటుంది. సహజ పర్వత శ్రేణులు కోల్పోవడం వలన సహజ రక్షణ సామర్థ్యం తగ్గి అడవులు నశించడం వల్ల, అవి అందించే వరద నివారణ, గాలిని శుద్ధి చేసే సామర్థ్యం తగ్గిపోతుంది.

పర్వతాల రక్షణకై చర్యలు అత్యవసరం: ఈ సమస్యలను ఎదుర్కోవడానికి కఠినమైన చట్టాలు, ప్రజల్లో విస్తృత అవగాహన, మరియు సుస్థిరమైన అభివృద్ధి పద్ధతులను (సస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రాక్టీసెస్) అనుసరించడం అవసరం. ఈ సమస్యలను పరిష్కరించడానికి, వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే చర్యలకు దూరంగా ఉండటం మన కర్తవ్యం. సహజ వనరులను పరిరక్షించడం, పర్వతాల పరిధిలోని అద్భుతమైన ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్వతాలు మన భౌగోళిక స్వరూపానికి నిదర్శనాలు, వర్షపు నీటిని ఒడిసిపట్టి నదులు, వాగులు, వంకలు, లోయలు ఏర్పడటానికి దోహదపడుతున్నాయి. అవి తరతరాల నుంచి మనకు వారసత్వ సంపదను అందించాయి. ఈ అంతర్జాతీయ పర్వత దినోత్సవం సందర్భంగా, మనం మన పర్వతాలను పరిరక్షించుకోవాలి. స్వార్థ ప్రయోజనాల కోసం వాటిని నాశనం చేయకుండా, ఈ అపురూపమైన సహజ సంపదను రాబోయే తరాలకు అందించగలగాలి. పర్వతాల పరిరక్షణే మానవ మనుగడకు, స్థిరమైన భవిష్యత్తుకు ఆధారం.

– రవిబాబు పిట్టల, పర్యావరణవేత్త, మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, జే.ఎన్.టీ.యు.హెచ్., హైదరాబాద్, జాయింట్ సెక్రటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, తెలంగాణ, భారత్.

# ఆశీర్వదించి అధిక మెజారిటితో గెలిపించండి

**– పుల్కల్ సర్పంచ్ అభ్యర్థి లావణ్య కృష్ణారెడ్డి**

**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి లావణ్య కృష్ణరెడ్డి అన్నారు. బుధవారం పుల్కల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి అధిక మెజారిటితో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. నన్ను ఆదరించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని పుల్కల్ మండలం గ్రామ సర్పంచ్ అభ్యర్థి లావణ్య కృష్ణరెడ్డి అన్నారు. ఆమెకు కేటాయించిన కత్తెర గుర్తుతో ప్లా కార్డులు పట్టుకొని ఇంటింటా ప్రచారం చేపట్టగా ఓటర్ల నుంచి అనూహ్య స్పందని లభించింది. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించడం, మహిళలు అండగా నిలుస్తామని భరోసా ఇస్తుండటంతో గెలుపుపై ఆమె ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం కాలానికి అనుగుణంగా పిల్లలకు పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం ఆధునిక బోధన పరికరాలు, అర్హులైన లబ్ది దారులకు ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్లు, పక్కా ఇండ్లు, రుణాలు ఇతరాత్ర



పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రజలకు అందించడంతో పాటు గ్రామ దేవతల దేవాలయాల అభివృద్ధి తన వంతు కృషి చేస్తాను తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల కుల సంఘలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రజా రైతుల, సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

# బస్వాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వీరేశం స్వామి

**తెలుగు వెలుగుం సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి జంగం వీరేశం స్వామి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రజాదారణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ అభ్యర్థిగా పోటిచేస్తున్న తనకు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# స్థానిక సంస్థ సర్పంచ్ గా నిలబడిన అభ్యర్థుల ప్రచారాలు జోరు

**– ఎవరికి వారే యమునా తీరే అనే విధంగానే ప్రచారాలు**
**– నేనంటే నేనే విజయం సాధిస్తాం అని గెలుపు ధీమాలో**
**– పలు పార్టీలో సర్పంచ్ అభ్యర్థిగానిలబడిన అభ్యర్థులు**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 10**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అను గ్రామ పంచాయితీలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందడి నెలకొంది గ్రామంలోని రెండు సంవత్సరాల నుండి గ్రామ సర్పంచ్ లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని పలు గ్రామాల ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే మన రాష్ట్రం మనకు ఉంటుంది అనే ఉద్దేశంతోనే కుల మత విభేదాలు లేకుండా ప్రత్యేక తెలంగాణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమాలలు పాల్గొని తెలంగాణ అతి అభిమాన వ్యక్తులు ప్రాణాలను



కోల్పోయినటువంటి అమరవీరుల త్యాగఫలమే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని అలాంటి రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర రావు గమనించి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్దేశంతో తన పోరాటం మొదలుపెట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే మొదటిగాని దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని తానే పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు తగిన గుణపాఠం చెప్పాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో వారికి తగిన



గుణపాఠం చెప్పడమే తనుముగా పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వాన్ని చవిచూసుకోవచ్చని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి మరి గెలిపించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన పరిపాలన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక స్థానిక సమస్త ఎన్నికలను నిర్వహించడంతో పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి నెలకొందని పలువురు అభిప్రాయాలనువ్యక్తం చేస్తున్నారు సర్పంచ్ అభ్యర్థులుగా నిలబడడానికి ఎంతో మంది ఆసక్తికరంగా నామినేషన్లు వేశారని రిజర్వేషన్ల పర్వంతో అనుకూలంగా సర్పంచ్ పదవికి నామినేషన్ వేసే అవకాశం లేకపోవడంతో పలు పార్టీల సీనియర్ నాయకులు ఉండడమే కాకుండా రాజకీయ పరిగుణంగా వెనుక ఉండి రిజర్వేషన్ వచ్చిన కుల మత వారికి అండ దండాలుగా ఉంటామని చెప్పి వారిని సర్పంచ్ అభ్యర్థిగా ఉంచి రాజకీయం చేసే ప్రసక్తిలోనే ఉన్నారని గతంలో పలు పార్టీలకు సంబంధించినబడ చోట నాయకుల అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే వారికి సంబంధించిన బరిలో ఉన్న రిజర్వేషన్ల సర్పంచులకు మేము మీకు అండగా ఉంటాము అని వారిని సర్పంచ్ బరిలో నిలబెట్టి గెలిపించుకునే ప్రయత్నంలోనే గత మాజీ సర్పంచులు ఉన్నారని పలువురు తెలియజేస్తున్నారు రానున్న రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఇలాంటి పనులను చేపడుతుందో మునుముందు చూడాలని వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

# పైసావాలా చిత్రాన్ని ప్రజలంతా ఆదరించాలి

**– సినిమా డైరెక్టర్ నవీన్ తేజస్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 10:**
సింగరేణి బిడ్డ హీరోగా నటించిన పైసావాలా చిత్రాన్ని గోదావరిఖని ప్రజలంతా ఆదరించాలనీ సినిమా డైరెక్టర్ నవీన్ తేజస్ విజ్ఞప్తి చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పైసావాలా మూవీ డైరెక్టర్ తో కలసి గోదావరిఖని బిడ్డ హీరో అద్విక్ మాట్లాడుతూ గోదావరిఖని గాంధీ నగర్ కు చెందిన సింగరేణి కార్మికుని బిడ్డను అయిన తాను సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ యాక్టింగ్ పై ఉన్న ఇంట్రెస్ట్ తో ఒక చిన్న సినిమాలో నటించడం జరిగిందని, ఈ సినిమా అధికారికంగా ఈనెల 12న విడుదల అవుతున్నా అఖండ 2 తాండవం మూవీ విడుదల కారణంగా థియేటర్ దొరకని కారణంగా గోదావరిఖని ఊర్వశి థియేటర్ లో ఈనెల 15న వస్తుందని తెలిపారు. ఈ ప్రాంత బిడ్డగా పైసావాలా సినిమా ద్వారా మీ ముందుకు వస్తున్న అద్విక్ ను ఆశీర్వదించాలని డైరెక్టర్ నవీన్ తేజస్ కోరారు. ఈ మీడియా సమావేశంలో అద్విక్ తల్లిదండ్రులు ఉపేంద్ర, శోభారాణి, సహ నటులు సాయి, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల ముఖచిత్రాన్ని మార్చింది మోదీ ప్రభుత్వమే. కళ్యాణ్ చంద్ర

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 10**
దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో కనీస వసతులు కరువు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో సర్పంచుల బతుకులు ఆగమయ్యాయి.గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర దశాబ్దాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దుస్థితులు ఉన్నాయని, 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పంచాయతీల పటిష్టత, గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసి, గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ళు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి , ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిందేమీలేదని విమర్శించారు. గ్రామాల్లోని మహిళల ఆత్మగౌరవం కోసం ఆలోచన చేయలేని స్థితిలో కాంగ్రెస్ పాలన




కొనసాగిందన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలను ఏర్పాటు చేయడంలో దశాబ్దాల కాంగ్రెస్ సర్కార్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలను, గ్రామాలను పటిష్టం చేయడానికి కేంద్రంలోని మోదీ సర్కార్ ఎంతో కృషి చేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో, గ్రామాల రూపురేఖలు మార్చే ఆశయంతో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలు , సెంట్రల్ లైటింగ్ , డంపింగ్ యార్డ్ , స్మశాన వాటికలు , అంగన్వాడి కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు , రైతు వేదిక లాంటి ఎన్నో ప్రధానమైన పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మహిళలు ఆత్మగౌరవంతో జీవించడానికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, కట్టెల పొయ్యి బాధల నుండి మహిళలకు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని తీసుకో వచ్చిన ఘనత మోది ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో ఆడుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఇస్తే , ఆ నిధులను పక్కదారి పట్టించిన చరిత్ర గత కెసిఆర్ సర్కార్ కి ఉందని విమర్శించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వచ్చాయని తెలిపారు. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్లను ఆదుకుంటామని , గ్రామ పాలన వ్యవస్థను గాడిలో పెడతామని ఊదరగొట్టు మాటలు చెప్పిందే తప్ప ఆచరణలో చేసిందేమీ లేదన్నారు. అప్పుల పాలైన సర్పంచుల బాధలను పట్టించుకోకుండా, రెండేళ్లుగా గ్రామ పాలనా వ్యవస్థను గాలికి వదిలేసి, పంచాయతీలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా గ్రామాలను కాంగ్రెస్ సర్కార్ గోసపెట్టిందన్నారు. రెండేళ్ల కాలంగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు కేంద్రం నుండి రావాల్సిన నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుంది తప్ప పంచాయతీల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు, పంచాయతీ సిబ్బంది వ్యయ, నిర్వహణలు సర్దుబాటు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సొమ్ము ఒకరి దైతే సోకు మరొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం ఉందని , పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో జరిగిన పనులకు నేటి కాంగ్రెస్ , గత బిఆర్ఎస్ లు తమ క్రెడిట్ అని గొప్పలు చెప్పుకొని ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ అభ్యర్థులకు ఓటు వేయడం దండగని , బిజెపి అభ్యర్థులకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ మాయమాటలకు గ్రామ ప్రజలు మోసపోకుండా , జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని , ఆ దిశగా పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామాలలో వందల కోట్ల నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని , అందుకే పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# భోగంపాడు సర్పంచ్ అలేటి నిర్మల విజయాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణుల ఘన సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట, డిసెంబర్10**
భోగంపాడు గ్రామంలో సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో అలేటి రఘుపతి రెడ్డి సతీమణి అలేటి నిర్మల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం స్థానికంగా సంతోష వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామ ప్రజలు ఏకమై బీజేపీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇవ్వడం పార్టీ శ్రేణుల్లోనూ ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల బీజేపీ నాయకులు నూతన సర్పంచ్ అలేటి నిర్మలను ప్రత్యేకంగా సన్మానించారు.
ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, గ్రామ బీజేపీ నాయకులు కలిసి అలేటి నిర్మలకు శాలువా కప్పి ఘన సత్కారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్యవీధులు, ప్రజల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఉత్సాహాభరితంగా సాగింది.

### బీజేపీ బలపరిచిన నాయకత్వానికి గ్రామ ప్రజల మద్దతు తిరుపతి రెడ్డి

**సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ**



"భారతీయ జనతా పార్టీ విలువలు, అభిప్రాయాలను విశ్వసిస్తూ గ్రామ ప్రజలు ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్గా ఎన్నిక కావడం ద్వారా పార్టీపై గ్రామ ప్రజలు ఉంచిన విశ్వాసం స్పష్టమైంది. ఈ విజయం మండలవ్యాప్తంగా మా పార్టీకి మరింత బలాన్నిస్తుంది," అని పేర్కొన్నారు.

### అదే విధంగా,

"రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రాబల్యం మరింత పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలకు చేరవేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో భోగంపాడు గ్రామం అభివృద్ధికి అవసరమైన కేంద్ర నిధులను పెద్ద ఎత్తున రప్పించేందుకు కృషి చేస్తాం," అని తెలిపారు.

### గ్రామ అభివృద్ధే లక్ష్యం అలేటి నిర్మల దంపతులు

సర్పంచ్గా ఎన్నికైన అలేటి నిర్మల, భర్త రఘుపతి రెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెడతాం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర బీజేపీ నాయకుల మార్గదర్శకతతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తాము. గ్రామంలో రోడ్లు, నీటి సౌకర్యాలు, డ్రైనేజ్ వ్యవస్థ, సానిటేషన్ వంటి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాము," అని హామీ ఇచ్చారు.

### బీజేపీ శ్రేణుల ఉత్సాహభరిత పాల్గొనడం

సన్మాన కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి, శీలం రవీందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త సర్పంచ్కు అభినందనలు తెలిపారు.

### గ్రామాభివృద్ధికి నూతన దిశలో తొలి అడుగు

ఈ కార్యక్రమంతో భోగంపాడు గ్రామంలో రాజకీయపరమైన ఉత్సాహం నెలకొంది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్తో గ్రామ ప్రజల్లో శ్రేయోభిలాష, అభివృద్ధి ఆశలు మరింత పెరిగాయి. బీజేపీ నాయకుల హామీలతో గ్రామ అభివృద్ధి పథకాలు వేగవంతం కానున్నాయి.

# సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ కి వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్10:**
జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి



సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# ఓసిపి త్రీ ప్రాజెక్ట్ ను సందర్శించిన సినీ నటుడు సెల్వరాజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 10:**



సింగరేణి ఓసిపి త్రీ ప్రాజెక్ట్ ను బుదవారం సినీ నటుడు సెల్వరాజ్ సందర్శించారు. గోదావరిఖనిలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి ఓసిపి త్రీ ప్రాజెక్ట్ ను సందర్శించి, ప్రాజెక్ట్ లో కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాలను చూసారు. ఈ సందర్భంగా సెల్వరాజ్ మీడియాతో మాట్లాడుతూ ఓసిపి త్రీ ప్రాజెక్ట్ సినిమా షూటింగ్ కు అనుకూలంగా ఉందని, ఈ ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికులు చాలా కష్టించి బొగ్గును వెలికితీయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో సినిమా షూటింగ్ చేసే ఆలోచన ఉందని తెలిపారు. ఓసిపి త్రీ సందర్శనలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, అర్నకొండ వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

### - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
### - మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 10:**
పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామ పంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామ పంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో, 143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు- 1174,



క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538 ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి X రోడ్, తాండూర్ ఐబి, ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్, గూడెం, ఇందారం) వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# పార్వతీపురం వసతి గదుల్లో నాగుపాము

### - స్నేక్ క్యాచర్ పట్టుకోవడంతో.. ఊపిరి పీల్చుకున్న భక్తులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పార్వతీపురం వసతి గదిలో బుధవారం సుమారు అరున్నర అడుగుల నాగుపాము కనిపించడంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్నేక్ క్యాచర్ జగదీష్‌కు ఆలయ అధికారులు సమాచారం ఇవ్వడంతో స్పందించిన జగదీష్ చాకచక్యంగా పామును గోనెసంచిలో బంధించి, ఊరు బయట నిర్మానుష ప్రాంతాల్లో సురక్షితంగా వదిలిపెట్టాడు. దీంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిరోజుల క్రితం



దేవాలయ బందోబస్తుకు వచ్చిన పోలీసులకు కేటాయించిన వసతి గదుల్లో కూడా పాము కనిపించింది. ఇలా తరచూ పాములు కనబడడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. శాశ్వత ప్రాతిపదికన దేవాలయానికి స్నేక్ క్యాచర్ ను నియమించాలని భక్తులు కోరుతున్నారు. పామును పట్టుకున్న జగదీష్ ను ఆలయ సూపరింటెండెంట్ శ్రీకాంతాచారి, ఎడ్ల శివ సాయి అభినందించారు.

# తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వేములవాడ ఆర్డిఓ రాధాబాయి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ నియోజకవర్గంలో తొలివిడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు వేములవాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ రాధాబాయి తెలిపారు. బుధవారం వేములవాడ ఎంపీడీవో కార్యాలయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రిని తరలించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ఐదు మండలాల్లో 25 రూట్లుగా విభజించి 2250 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, సమస్యాత్మక



పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తో పాటు, అదనపు భద్రతా సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఓటు వేసే ప్రతి ఒక్కరు 18 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, ఐదు మండలాల్లో జరిగే ఎన్నికల్లో ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

తెలుగు-వెలుగు

గురువారం డిసెంబర్ 11 2025

# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి: దనపురి సాగర్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 10**

హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అంతర్జాతీయ అవినీతి నిర్మూల దినోత్సవంలో భాగంగా "అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి ఏ రూపంలో ఉన్నా కూడా దానిని ప్రశ్నించాల్సిన , నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉన్నదని తెలిపారు. విద్యార్థులందరికీ ACB టోల్ ఫ్రీ నెంబర్ 1064 గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులందరికీ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు దనపురి సాగర్, తిరుపతి , పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఒలంపియాడ్ ఫస్ట్ లెవెల్ పరీక్ష ఫలితాల్లో 389 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. సెకండ్ లెవెల్ ఎగ్జామ్ రాయడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ వల్ల పిల్లల్లో పోటీ తత్వం పెరుగుతుందని ఇలాంటి పరీక్షలు నిలదీస్తున్నందుకు శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీక్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, లీలావతి, డి అంజయ్య , సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడిసె సదానందంకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో లో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.

# సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక క్రీడా దినోత్సవం




**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), డిసెంబర్ 10:**

ఎన్టిపిసి టిటిఎస్ లోని సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక క్రీడా దినోత్సవం విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా సురబ్ సచ్ దేవ్, ఏజీఎం బిజొయ్ కుమార్ సిక్దార్, డిప్యూటీ మేనేజర్ ఏకే.సింగ్, డిప్యూటీ మేనేజర్ కేవీఎంకే.శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్ అతిథులను సాదరంగా ఆహ్వానించి, క్రీడలు విద్యార్థుల సార్వత్రిక అభివృద్ధిలో పాత్రను ప్రధానంగా గుర్తు చేశారు. క్రీడా విభాగాల్లో, విద్యార్థులు వివిధ ట్రాక్ మరియు ఫీల్డ్ కార్యక్రమాలలో వారి ప్రతిభను ప్రదర్శించారు. బహుమతి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ క్రీడాకారుల్ని సన్మానించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించింది. తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని, తమ పిల్లల విజయాలను అభినందించారు. సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక క్రీడా దినోత్సవం విద్యార్థుల శారీరక ఆరోగ్యం, గొప్పతనాన్ని అభివృద్ధి చేయడంలో పాఠశాల యొక్క సంకల్పాన్ని మరింతలా ధృవీకరించింది.

# మున్సిపల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 10**

రోడ్లు, డ్రైనేజ్, డంప్ యార్డ్ సమస్యలను పరిష్కరించాలని కోరిన వైద్యుల.సానుకూలంగా స్పందించిన కమీషనర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ ని కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణ సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకురావడం అందులో భాగంగా మొదట కరీంనగర్ పట్టణంలో సీఎం అస్సూరెన్స్ కింద హడావుడిగా ప్రారంభించిన పనులు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ పనుల గురించి ప్రజలు పట్టణంలో అనేక ఇబ్బందులుకు గురవుతున్నారనీ , అర్ధాంతరంగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఈ విషయంలో జిల్లా మంత్రి సానుకూలంగా స్పందిస్తున్నారు కావున మంత్రి తో మాట్లాడి వీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది.అదేవిధంగా కరీంనగర్ పట్టణంలో ఉన్నటువంటి వీధి దీపాలు ఎక్కడ సమస్యపై చర్చించగా, గతంలో స్మార్ట్ సిటీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పని కాలం ముగిసినందున అన్ని వసతులతో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది. కరీంనగర్ పట్టణంలో ఉన్నటువంటి నిరుపేదలకు డబుల్ రూమ్ ఇండ్ల గురించి ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ లిస్టుల గురించి మాట్లాడడం జరిగింది. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి రేకుర్తి నుంచి బొమ్మకల్ కు పోయే డి94 కాలువ లోని మురుగు నీళ్లు, సిల్టు తొలగించాలని కోరడంతో పాటు డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని చాలా తీవ్రంగా చర్చించడం జరిగింది. కమిషనర్ ను కలిసిన వారిలో అంజన్ కుమార్ తో పాటు మాజీ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్ ,పలిశెట్టి భూమయ్య ,కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి, మడుపు మోహన్ ,వీర దేవేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.

# రామయపల్లి సర్పంచ్ గా గెలిపిస్తే మహిళలకు ప్రత్యేక కమిటీ హాల్లు నిర్మిస్తా

- గ్రామాన్ని ఎంతో అభివృద్ధి దిశలోనే తీసుకువెళ్తానని తెలిపిన
- సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న పావని మహేందర్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 10**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంరామాయపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే రామాయపల్లి గ్రామంలో మహిళలకు ప్రత్యేక కమిటీ హాల్ ని కాకుండా నీటి సమస్య తీరుస్తాను పేద ఆడపిల్ల పెళ్లిళ్లకు హార్థిక సహాయం ప్రతి 3 నెలలకోసారి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తా చనిపోయిన కుటుంబాలకు 5 వేల రూపాయలు అందిస్తాం అవసరమైన చోట సి సి రోడ్ల నిర్మాణం కృషి చేస్తాను కొత్త మురికి కాల్వల కోసం కృషి చేస్తా పోటీ పరీక్షలకోసం విద్యార్థులకు లైబ్రరీ కంప్యూటర్ సదుపాయం గ్రామంలో సోలార్ లైట్లు గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తొందరగా పరిష్కరిస్తాం యువతకు క్రీడా టోర్నమెంట్ నిర్వహిస్తాం గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తాం ముఖ్యంగా కోతుల బెడద నుండి విముక్తి కల్పన కోసం కృషి చేస్తానని పావని మహేందర్ తెలియ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయపల్లి గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ప్రజలకు ఉంటూ ప్రజా చేసే తన అభిప్రాయంగా తన మనస్తత్వంతో గ్రామములో ఉన్నటువంటి ప్రతి ఒక్క నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉంటూ తనకు తోచే విధంగా అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసమే తాను రానున్న ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా తన భార్యను నిలబెట్టి తాను కూడా అందరి నిరుపేదల కోసం తాను ఎంతో కొంత సహాయ కృషులతో సమాజా సేవ చేయాలని దృక్పథంతో తాను సమాజ సేవలో ఒక ఆధునిక మానవునిగా నిలవాలని ఉద్దేశంతో సమాజానికి సేవ చేసే ఇతరులకు సహాయ పడాలి అని సంకల్పంతోనే రాజకీయంగా ఒక సర్పంచ్గా గెలిపిస్తే మరింత రాజకీయపరంగా కూడా తాను ప్రజలకు సేవ చేయాలని మనో కల్పంతో రాజకీయంలోకి రావడం జరిగిందని వెల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మహిళ రావడంతో తన భార్యను సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలపడం జరిగిందని ఆమెకు ఓటు వేసి గెలిపిస్తే మరింత రామాయపల్లి ప్రజలకు వైద్య సేవలతో కాకుండా మరింత మానవత్వ దృక్పథంతో అందరితో కలిసి మెలిసి ఉండి మన రామాయపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ అభ్యర్థిగా తన భార్యను బరిలో ఉంచాలని తమపై దయ కృపలతో ఓటు వేసి గెలిపిస్తే సదా మీ సేవలో ఎల్లవేళలా రామాయపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగానే ఉంటానని వారు తెలియజేశారు రానున్న రోజులలో రాజకీయం ఎలా ఉంటుందో తెలియలేని పరిస్థితి ఉంటుందో తెలియకుండా ఉందని అలాంటి పరిస్థితుల్లోనైనా ఎట్టి పరిస్థితుల్లో రామయపల్లిగ్రామ అభివృద్ధి కోసం తాను ఎంతో కృషి చేస్తానని వారు తెలియజేశారు

# 42 శాతం రిజర్వేషన్లపై బీసీలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 10**

జనరల్ స్థానాల్లో బీసీలను సర్పంచ్ వార్డు మెంబర్ లను అత్యధికంగా గెలిపించి అగ్రవర్ణ పార్టీల భరతం పట్టాలి జక్కె వీరస్వామిగౌడ్ బీసీ జేఏసీ రాష్ట కన్వీనర్

సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు

42 శాతం రిజర్వేషన్ల పై స్థానిక సంస్థల్లో బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలకు రాజకీయ అధికారం దక్కాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట కన్వీనర్ జక్కె వీరస్వామిగౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపునిచ్చారు ఈ రోజు జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయరంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం17 శాతం కు తగ్గించి మోసం చేశారన్నారు అలాగే బీసీ బిల్లును గవర్నర్ దగ్గర పెండింగులో పెట్టి బీసీ రిజర్వేషన్లు అడ్డుపడ్డది బీజేపీ పార్టీ అని 33 శాతం రిజర్వేషన్ ను 22 శాతానికి తగ్గించి బీసీలను రాజకీయంగా అణిచి వేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఈ మూడు పార్టీలకు గుణపాఠం రావాలంటే బీసీలు సంఘటితం అయ్యి ఈ పార్టీలను బొంద పెట్టాలని వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు.బీసీలకు రావలసిన 3,400 బీసీ రిజర్వు స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారని దీనితో జనరల్ స్థానాలు అంటే అగ్రకులాలవే అని భ్రమలలో ఉండి అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని అత్యధిక జనాభా ఉండి కూడా అగ్రకులాల అభ్యర్థులు విసిరిన ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి వజ్రాయుధం లాంటి ఓటును అగ్రకులాల పార్టీలకు వేసి మోసపోవద్దని బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకుని ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో ఎన్నికల్లో బీసీలంతా వ్యవహరించాలని ఆయన కోరారు గ్రామీణ ప్రాంతాలలో 90% నివసించేది బీసీ ఎస్సీ ఎస్టీ లేనని 90 శాతం జనాభా ఉన్న బహుజనులు 9% ఉన్న అగ్రకులాలకు ఓటు వేయవద్దని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులకు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలు కూడా అండగా నిలబడి సహకరించాలని అంతిమంగా తెలంగాణ రాష్ట్రంలో పల్లె నుండి పట్నం వరకు బహుజన రాజ్యాధికారానికి బాటలు వేయాలని జక్కె వీరస్వామిగౌడ్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్టంలో 11,14,17 తేదీల్లో జరుగబోవు సర్పంచ్ ఎలక్షల్లో బీసీలు ఇకనైనా సోయి తెచ్చుకొని నోటుకు మద్యానికి ఆశపడకుండా ఓటు వేయాలని కోరారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా భరోసా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 10:**

రామగుండంలోని సుభోద్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారి బాలుడు మల్లేపల్లి సౌజన్య వంశీకృష్ణ దంపతుల కుమారుడు అద్వయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేద కుటుంబాలు తిండి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తెరిగి సుబోద్ స్కూల్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ రామ్ సింగ్ ఠాకూర్ చేతుల మీదుగా నాలుగు నిరుపేద నిస్సహాయ కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ కిట్స్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ పుట్టినరోజు పండుగను కేక్ కట్ చేసి స్పార్కిల్ వెలిగించి సంబరాలు జరుపుకునే ఈ రోజుల్లో నిజమైన నిసహాయులకు నెల రోజులకు సరిపడే విధంగా రేషన్ సరుకులను అందజేయడం నిజంగా మానవత్వానికి నిదర్శనం అని, నేటి సహాయ కార్యక్రమం ద్వారా పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం ఎంతోమందికి మార్గదర్శకం అని భరోసా ఫౌండేషన్ ద్వారా నా చేతుల మీదుగా రేషన్ కిట్స్ అందజేయడం ఆనందంగా ఉందని చిరంజీవి అద్వయ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, సరుకులు అందుకున్న నిస్సహాయుల కళ్ళల్లో ఆనందం ఆశీర్వాదమై చిరంజీవి అద్వయ్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగాలని అద్వయ్ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్వయ్, పేరెంట్స్ మల్లెపెల్లి సౌజన్య, వంశీకృష్ణ, రాంసింగ్ టాగూర్, గున్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు..

**3.3 కేజీల గంజాయి స్వాధీనం..**

**ముఠాలోని 10 మందిపై కేసు నమోదు..**

**హైదరాబాద్ డిసెంబర్ 10 తెలుగు వెలుగు**

**ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టునీడన ఇక్కడే కలిశాం అన్నట్లుగా.. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి పేరున హైదరాబాద్‌కు వచ్చి గంజాయి అమ్మకాల ముఠాగా ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్న గంజాయి అమ్మకాలను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్‌టీమ్ రట్టు చేసింది.**

**వివరాల్లోకి వెళితే..**

నిత్యవసర సరుకులను ఇంటింటికి చేరవేసే బ్లింకిట్ డెలివరీ బాయ్స్ గా ఉద్యోగం చేస్తూ మరో పక్కా అవసరమున్న వారికి గంజాయి రవాణ చేస్తు సొమ్ము చేసుకోవడం చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి అమ్మకం ముఠాను ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి టీమ్ బుధవారం పట్టుకున్నారు. ఒరిస్సా, ఖమ్మం, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు పది మంది ఉపాధి కోసం వచ్చారు. వీరంత కలిసి హెూటల్, సర్వీస్ అపార్ట్‌మెంట్‌ల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరి మధ్యం పరిచయం ఏర్పడిరది. అందరికి గంజాయి అలవాటు ఉంది. గంజాయి అమ్మకందార్ల వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని సేవించే వారు. ఇలా మనం కొనుగోలు చేయడం కన్నా అందరం కలిసి గంజాయిని తెప్పించుకొని అమ్మకాలు చేపడుతామని ప్రయత్నాలు మొదలేట్టారు. బీదర్, ఒరిస్సా నుంచి గంజాయి తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేసుకొని తీసుక వచ్చి మాదాపూర్, బంజారా హీల్స్,మరికొన్ని ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు సాగిస్తు వచ్చిన లాభాలను పంచు కుంటున్నారు. గంజాయి అమ్మకందార్లుగా చెలమణి అవుతే కష్టమని భావించిన వీరంతా డెలివరీ బాయ్స్‌గాను, హెూటళ్లలో పని చేస్తూ వెనుక నుంచి గంజాయి అమ్మకాలు చేపడుతున్న వీరిని బుధవారం ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీమ్ పట్టుకుంది. నిందితుల వద్ద నుంచి 3.3 కేజీల గంజాయితోపాటు 6 సెల్‌ఫోన్లను, రెండు టూవీలర్స్‌ను సీజ్ చేశారు. వీరంతా బంజారాహీల్స్‌లోని ఎస్ఎస్ కాంప్లెక్స్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. శ్రీకాంత్ (కర్ణాటక), కిశోర్ (మణికొండ), ఉమెష్ కుమార్ (ఒరిస్సా), సయ్యద్ అన్వర్ (ఖమ్మం), సింహచలరావు (ఒరిస్సా), అమర్ (కర్ణాటక) జోయ అలీ (కర్ణాటక) మహ్మామద్ అలీ (కర్నాటక) ఇర్ఫాన్ (కర్ణాటక), బాబుల్‌పురి (కర్ణాటక)లపై ఎస్టీఎఫ్ ఏ టీమ్ కేసు నమోదు చేశారు. వీరిలో పై అరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. గంజాయి నిందితులను బంజారాహీల్స్ ఎక్సైజ్ స్టేషల్ అప్పగించారు. డెలీవరి కంపెనీలకు ఎన్‌ఫోర్స్ మెంట్ నుంచి లేఖలు..డెలీవరీ బాయ్స్ ముసుగులో గంజాయి, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరపడం నేరంగా పరిగణించబడుతుందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం అన్నారు. ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి సిబ్బందిని నిత్యవసర సరుకులను ఇంటింటికి సరఫరా చేసే బాయ్స్ గంజాయి అమ్మకాలు చేపట్టడాన్ని బయట పెట్టిన ఈ టీమ్ డ్కెరెక్టర్ అభినిందించారు. బ్లింకిట్ సరుకుల డెలీవరీ కంపెనీతోపాటు ఇతర పదార్థాలను సరఫరా చేసే కంపెనీలకు కూడ లేఖలు రాయాలని ఎక్సైజ్ అధికారులను అదేశించారు. చేస్తున్న వృత్తి ముసుగులో గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని డ్కెరక్టర్ కోరారు.

డెలీవరీ కంపెనీలు వారి సర్వీస్ బాయ్స్ వద్ద గంజాయి, డ్రగ్స్ లభిస్తే చాల కఠినంగా నిర్ణయాలు ఉంటాయని డ్కెరెక్టర్ అన్నారు.



# ఓయూకు రూ.1000 కోట్ల నిధులు



**హైదరాబాద్ డిసెంబర్ 10 తెలుగు వెలుగు**

రెండేళ్ల ప్రజా పాలనా వారోత్సవాల సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఇటీవల రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి గత ఆగస్టులో యూనివర్సిటీలో వివిధ హాస్టల్ల ప్రారంభోత్సవానికి క్యాంపస్‌కు రాగా అట్టి సందర్భంలో మాట్లాడుతూ ఓయూ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని డిసెంబర్ నెలలో మరల యూనివర్సిటీనీ సందర్శిస్తామని హామీ ఇవ్వగా ఇచ్చిన హామీ మేరకు యూనివర్సిటీ నీ సందర్శించి ఓయూకు రూ. 1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేసి ఆ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ. 45 లక్షల చెక్కు అందజేశారు అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో సభ నిర్వహించారు.

# నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు

**యువతకు సూచించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు**

**హైదరాబాద్ డిసెంబర్ 10 తెలుగు వెలుగు**

భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంచుకోగలిగితేనే యువత తాము కోరుకున్న ఉద్యోగాలను పొందగలుగుతారని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. కాలానుగుణంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన వారే తమ వృత్తులో నిలదొక్కుకోగలుతారని అన్నారు. బుధవారం నాడు టీ-వర్క్స ప్రాంగణంలో 'పాత్ వే టు తైవాన్' పేరుతో జరిగిన తైవాన్ లో ఉద్యోగాల కల్పనకు జరిగిన మొదటి రౌండ్ ఇంటర్వ్యూల కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ- వర్క్స సిఇఓ జోగిందర్ తనికెళ్ల, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ ప్రతినిధి ఈడెన్ లియెన్ (%జునవఅ ాఱవఅ%) లు మంత్రి సమక్షంలో ఉద్యోగాల కల్పన, ఉన్నత విద్యా కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఒప్పందం( ఎంఓయు) పై సంతకాలు చేసారు. తైవాన్ కు చెందిన రియల్ టెక్, లాజిటెక్, మీడియాటెక్, విస్ట్రాన్, హిమాక్స్, కౌపాంగ్, ఐటిఆర్ ఐ (%=ముశ్రీవఎష్ట్ర, ాశీస్త్రఠవఎష్ట్ర, వీవఎఱఖవని, ఔఱర్‌తీశీఅ, ఎఱఏఖఇ, జశీబజుూఖఅస్త్ర, ×ు=×%) దీని కోసం ముందుకొచ్చాయి. ఈ ప్రోగ్రాం ద్వారా ఇక్కడి విద్యార్థులను తైవాన్ కంపెనీలు మొదటి రౌండ్ ప్రాథమిక ఎంపిక ప్రక్రియ పూర్తి చేసుకుని తదుపరి దశలో తైవాన్ ను ఆహ్వానిస్తాయి. మొదటి విడతగా 20 ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు తొలిదశ ఇంటర్వ్యూల కోసం హాజరయ్యారు. తైవాన్ కంపెనీలు ప్రతిభావంతుల వేటలో దేశం మొత్తం మీద తెలంగాణాను ఎంపిక చేసుకున్నందుకు శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తొలిదశ ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరు నెలల పాటు ఇక్కడ (చైనీస్) మాండరిన్ భాషను నేర్చుకోవాల్సి ఉంటుంది. ఆతర్వాత మాండరిన్ భాష, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు తైవాన్ లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. దీని కోసం 8 తైవాన్ కంపెనీలు ఇక్కడికి వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి (%ఎణఖీజ%) బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్ చల్లవర్ తమ పరివర్తన్ ( ఫండ్ కింద టీ-వర్క్స ఫౌండేషన్ కు రూ. 1.5 కోట్ల నిధులను సమకూర్చనున్నట్టు శ్రీధర్ బాబు సమక్షంలో ప్రకటించారు. దీనిని పర్యావరణ అనుకూల విధానాల్లో వస్తూత్పత్తి, ఆవిష్కరణలు చేసే అంకుర సంస్థలకు సహాయనిధిగా అందజేస్తారు. కేవలం 2.2 కోట్ల జనాభా ఉన్న తైవాన్ చిప్ ల తయారీ, టెక్నాలజీ రంగాల్లో ప్రపంచమంతా ఆధారపడే స్థాయికి ఎదిగింది. భవిష్యత్తు టెక్నాలజీల గురించి తైవాన్ ముందు చూపు, శ్రమించే తత్వాన్ని తెలంగాణా యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. ప్రపంచ అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అనువర్తనం చెందడం వల్లే తైవాన్ కు ఇదంతా సాధ్యమైందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో తైవానీస్ యూనివర్సిటీలు తమ విద్యాసంస్థల ప్రాముఖ్యతను వివరించే స్టాళ్లను ఏర్పాటు చేసాయి. 12 వ తరగతి, డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులు తమ యూనివర్సిటీల్లో చేరితే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని యూనివర్సిటీల ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో టీ హబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కల్నల్ టి.ఎం. ప్రవీణ్ కుమార్, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ సిఇఓ జోనాథన్ లియావో, ప్రతినిధులు టెర్రా లిన్, ఇడెన్ లియెన్, హైదరాబాద్ ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. శివరామకృష్ణ వంజరి తదితరులు పాల్గొన్నారు.



# డిజిపిని కలిసిన నూతన మినిస్టీరియల్ అసోసియేషన్



**హైదరాబాద్: డిసెంబర్ 10: తెలుగు వెలుగు**

డిజిపి కార్యాలయ మినిస్టీరియల్ స్టాఫ్ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డిని బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపి వారికి అభినందనలు తెలుపుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం సమష్టిగా, సమర్థంగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి నిర్వహించిన ఎన్నికల్లో స్టాఫ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్ కార్యాచరణలో పారదర్శకత, సేవాభావం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

**కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు**

1.ప్రెసిడెంట్ - ఆర్. ఉపేందర్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్)
2.వైస్ ప్రెసిడెంట్ - I - ఎన్. రాజేందర్ (సూపరింటెండెంట్)
3.వైస్ ప్రెసిడెంట్ - II - ఎం.డి హాఫిసొద్దీన్ (సీనియర్ అసిస్టెంట్)
4.సెక్రటరీ - టి.శివరంజని (సీనియర్ అసిస్టెంట్)
5.జాయింట్ సెక్రటరీ (మహిళ) - కె .కవిత (సూపరింటెండెంట్)
6.జాయింట్ సెక్రటరీ -1 - బి. శ్యామ్ కుమార్ (సూపరింటెండెంట్)
7.ట్రెజరర్ - కె .సంకీర్త్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్)
8.ఆర్గనైజింగ్ సెక్రటరీ - కె .శివకుమార్ (సీనియర్ అసిస్టెంట్)
9.పబ్లిసిటీ సెక్రటరీ - సుధీర్ (సీనియర్ అసిస్టెంట్)
10.క్రీడల కార్యదర్శి - ముఖేష్ (సీనియర్ అసిస్టెంట్)
11సాంస్కృతిక కార్యదర్శి - పి.సతీష్ (సీనియర్ అసిస్టెంట్)
12.ఈ.సి. మెంబర్ - పి. వెంకటేష్ (సీనియర్ అసిస్టెంట్)
13.ఈ.సి. మెంబర్ - ఎ .విక్రమ్ రాజ్ (సీనియర్ అసిస్టెంట్)
14.ఈ.సి. మెంబర్ - పి. నరేంద్ర కుమార్ (సీనియర్ అసిస్టెంట్).

# స్పోర్ట్స్ మానియా- 2025

**శేరిలింగంపల్లి డిసెంబర్ 10 తెలుగు వెలుగు**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మానియా- 2025 కార్యక్రమంను MEO వెంకటయ్య కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా

PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో క్రీడా మహెూత్సవం (స్పోర్ట్స్ మానియా) నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని,, టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,ఖో,ఖో,క్రికెట్ మరియు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది. పిల్లలు చదువలతో పాటు, ఆటలు చాలా కీలకం అని , పిల్లలలో దాగిన సృజనాత్మకత ను బయటకి వెలుగు దీయడానికి ఎంతగానో తొడపడుతుంది అని , పిల్లలకు చదువు తో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని ,క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగును అని , పిల్లలు చదువుల తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని,తల్లిదండ్రులకు ,దేశానికి మంచి సేవలు అందించాలని ,విద్య అభివృద్ధి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని PAC చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.

అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని , తన వంతు కృషి చేస్తానని , నా సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలోశేరిలింగంపల్లి స్పోర్ట్స్ మేనియా 2025, చీఫ్ అడ్వైసర్ లయన్ డా.వెంకటేశ్వర రావు, అధ్యక్షులు, పవన్ కుమార్, సెక్రటరీ పి.త్రిమూర్తులు, కోశాధికారి, సలీం, కన్వీనర్ ఎన్ ఎస్ రావు, కో. కన్వీనర్ నరేంద్ర బాబు...ట్రేసమా స్టేట్ ప్రెసిడెంట్ S.N. రెడ్డి ,సెక్రటరీ అనిల్ కుమార్,రాజేశ్వర రావు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.




# చిత్రపురి కాలనీ ఎంతో అబివృద్ది చేశాము వల్లభనేని అనిల్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 తెలుగు వెలుగు**

చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో బుధవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది వల్లభనేని అనిల్ మాట్లాడుతూ.... చిత్రపురి కాలనీ లో 4500 కుటుంబలు నివసిస్తున్నాయని చిత్రపురి కమిటీ పదవి కాలం బుధవారం తో ముగిసిందని అన్నారు ఐదు సంవత్సరాల క్రితం ఎన్నో వడి దుడుకుల మధ్య మేము మా కమిటీ సభ్యులు గెలుపొందాము. 111కోట్ల అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. బ్యాంక్ లో ఉన్న అప్పు తీర్చడం కోసం చేదాలవడ అనే వ్యక్తి వద్ద అప్పు తీసుకోని అప్పు తీర్చడం జరిగిందని కోపరేట్ రూల్స్ ప్రకారం అప్పు తీసుకున్నాం అని మేము ఎంతో కష్టపడి కాలనీ ని ముందుకు తీసుకొచ్చిన మని67 ఎకరాలు చిత్రపురిచిత్రపురి కాలనీ ని ఐదు సంవత్సరాలనుండి సమస్యలతో నెట్టుకొస్తున్నది ఐదు సంవత్సరాలు చిత్రపురి లో నీటి సమస్య లేకుండా ముందుకు తీసుకెళ్ళాం అని వివరించారు డూప్లెక్స్ రో హౌస్ల మీద అమౌంట్ పెంచి పనులు పూర్తి చేసాం అని1500 వందల మందికి రిజిస్ట్రేషన్ చేశాము 2023 లో రిజిస్ట్రేషన్ ఆగిపోయిన డబ్బులు తీసుకోని వచ్చి పనులు పూర్తి చేశామని తెలిపారు జనరల్ బాడీ సర్వసభ సమావేశం లో ఎంత అప్పు ఉందొ చెప్తున్నాము కొంతమంది కావాలనే జనరల్ బాడీ మీటింగ్ ని కోర్ట్ కి వెళ్లి అడ్డుకుంటున్నారనికమిటీ సభ్యులు ఏదైనా తప్పు చేసి వుంటే పేపర్ ఎవిడెన్స్ ఇవ్వమనని అడిగాం కమిటీ ఏ తప్పులు చేసిందో చెప్పాలి 90శాంత నిజమైన సినీ కార్మికులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేశామని 336 రిజిస్ట్రేషన్ లు డబుల్ రిజిస్ట్రేషన్ చేశాను అన్ని తప్పుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు ఆడార్ కాపీ కోర్ట్ ఇచింది. 5000 కుటుంబలు ఇక్కడ నివసిస్తున్నాయి. సినీ కార్మికులు కాని వారికీ ప్లాట్ తీసివేసి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. కొంతమంది ఎలా ఇస్తారు అన్ని ప్రశ్నిస్తున్నారనితాగూర్ అనే వ్యక్తి రో హౌస్ కి డబ్బులు కట్టారు. వ్యక్తి గతం గా కూడా దూషణలు చేస్తున్నారు. కొంతమంది. చిత్రపురి కాలనీ అభివృద్ధి కొసం ఎవరు పాటుపడుతరో వారిని ఎన్నుకోండని చెప్పారు చిత్రపురి ఎన్నికలో మా ప్యానల్ ని గెలిపిస్తే ఉన్న 400 కోట్ల ప్రాజెక్ట్ కంప్లైంట్ చేస్తాము చేదాలవడా అప్పు తీర్చాలి అంటే 400 కోట్ల ప్రాజెక్టు పూర్తి చేస్తానే అప్పు తీర్చాగలము %వీఱస్త్ర శ్రీఱస్త్ర% లో ఇన్న సమస్యలు అన్ని మా ప్యానల్ ని గెలిపిస్తే తీరుస్తామనిరో హౌస్ వారి వల్లే ఇబ్బందులు సినీ కార్మికులకు వేటింగ్ లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత సినీ కార్మికుల కున్యాయం చేస్తామనినా మీద కేవలం 16 %ఖీఱతీ% లు మాత్రమే అయ్యాయి. 2023-2024 లో మాత్రమే నా మీద %టఱతీ% లు అయ్యాయి. అంతకు ముందు మాత్రమేచెదాలవడా శ్రీనివాస్ రాజేష్80కోట్లు రిఫండ్ ఇవ్వలిసి ఉందని తెలిపారు ఈవిలేకరుల కార్యక్రమంలో అధ్యక్షులు . వల్లభనేని అనిల్ కుమార్ సెక్రెటరీ .%జూంఅ%.దొరకమిటీ నెంబర్స్‌టి లలిత కొంగర రామకృష్ణ ప్రసాద్ అలహరి బత్తుల రఘు వేణుగోపాలరావు %ఐ%.





తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## నీ తండ్రినే ఎన్‌కౌంటర్ చేయించా

### » నీకూ అదే గతి పట్టిస్తా జాగ్రత్త



**కరుణాకర్ మల్లిగారి,తెలుగు వెలుగు**
నీ తండ్రినే ఎన్‌కౌంటర్ చేయించా.. నువ్వెంత? రాజధానిలోని జవహర్‌నగర్‌లో రియల్టర్ గంటా వెంకటరత్నం దారుణ హత్య కేసులో ప్రధాన నిందితుడు చందన్‌సింగ్, రెండేళ్ల క్రితం జరిగిన భూ వ్యవహారం, బ్యాంకు రుణం విషయంలో జోక్యం చేసుకున్నాడు. అనంతరం నీ తండ్రినే ఎన్‌కౌంటర్ చేయించా.. నీకూ అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించాడు. తన బంధువులు.. ఇతరుల ద్వారా సుదేశ్‌సింగ్ ఎన్‌కౌంటర్, ఇతర పరిణామాల గురించి తెలుసుకుని, తన తండ్రి మరణానికి వెంకటరత్నం కారణమని తెలుసుకున్న చందన్‌సింగ్, 3 నెలల పాటు రెక్కీ నిర్వహించి స్నేహితులతో కలిసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. చందన్‌సింగ్ గతంలో రెజ్లింగ్ క్రీడాకారుడు కావడం గమనార్హం. ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది.

## చింతలపెట్ గ్రామ సర్పంచ్ చిన్నయ్యకు


### » బిజెపి నాయకుల సన్మానం



**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు మెటుపల్లి**
కోరుట్ల మండలం చింతల పేట్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్నయ్యను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏలేటి నరేందర్ రెడ్డి, ఇశ్వర్ నగర్ మాజీ సర్పంచ్ తుక్కారం గౌడ్, ఇందూరి సత్యం, గిన్నెల శ్రీకాంత్, రాజారెడ్డి, భూమేష్, సత్యం, మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిపై పోస్టర్

### - అర్ధరాత్రి కలకలం



**గాజెంగి మహేశ్వర్,తెలుగు వెలుగు**
మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతుండగా, అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఒక సర్పంచ్ అభ్యర్థిపై తప్పుడు ఆరోపణలతో వాల్ పోస్టర్లను ముద్రించి ప్రతి ఇంటి ముందు వేసి వెళ్లారు. ఈ సంఘటనతో గ్రామంలో కలకలం రేగింది. పోస్టర్ల వ్యవహారంతో గ్రామంలో ఎవరు సర్పంచ్ గా గెలుస్తారో వేచి చూడాలి.

## కోరుట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల

### » తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్



**కొండబత్తిని అమర్ నాథ్,తెలుగు వెలుగు**
కోరుట్లలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్స్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు కులం - మతం ఆధారంగా కాకుండా అభివృద్ధి-ప్రగతి కోసం జరగాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మేడ్చల్ బస్సు కండక్టర్ నిజాయితీ

### - మొబైల్ అప్పగించిన అధికారులు



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ డిపోకు చెందిన బస్సు కండక్టర్ ఆనంద్ బుధవారం ఉదయం విధుల్లో ఉండగా, బస్సు వెనుక సీట్లలో ఒక మొబైల్ ను గుర్తించారు. వెంటనే అప్రమత్తమై విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. మొబైల్ యజమాని, బస్సు టికెట్ ఆధారంగా డిపోకు వచ్చి, 30,000 రూపాయల విలువైన మొబైల్ ను తిరిగి తీసుకున్నారు. కండక్టర్ ఆనంద్ నిజాయితీని, తెలంగాణ ఆర్టీసీ మేడ్చల్ డిపో యాజమాన్యాన్ని బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేడ్చల్ మున్సిపాలిటీ విభజన

### ' 17లోపు అభ్యంతరాలు తెలపాలి



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు**
మేడ్చల్ మున్సిపాలిటీని కిష్టాపూర్, మేడ్చల్ డివిజన్లుగా రెండు భాగాలుగా విభజించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ విభజనకు సంబంధించిన ముసాయిదా గెజిట్‌ను మున్సిపల్ కార్యాలయం, మండల రెవెన్యూ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రదర్శించారు. ప్రజలు తమ సూచనలు, అభ్యంతరాలను 17వ తేదీలోపు రాతపూర్వకంగా మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాల పరిశీలన తర్వాత తుది జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నారు.

## పూడూర్ వార్డ్ కావాలి


### - కిష్టాపూర్ వార్డ్ వద్దు



**కరుణాకర్ మల్లిగారి, తెలుగు వెలుగు**
పూడూర్ ప్రజల ఆకాంక్ష: కిష్టాపూర్ కాకుండా ప్రత్యేక వార్డు కావాలి మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూర్ గ్రామాన్ని గ్రేటర్ హైదరాబాద్ లో కలిపి, కిష్టాపూర్ పేరుతో వార్డు నంబర్ 298 గా ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పూడూర్ ను కిష్టాపూర్ లో విలీనం చేయకుండా, పూడూర్ పేరుతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని పూడూర్ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కిష్టాపూర్ కంటే పూడూర్ ఓటింగ్ లో, రెవెన్యూ విస్తీర్ణంలో, ఓటర్ల సంఖ్యలో పెద్దదని, 14 గ్రామాలతో కూడిన ఆదర్శ రైతు సేవ సహకార సంఘం కూడా ఉందని మాజీ వార్డు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి యాటవెల్లి హన్మంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం, జిల్లా పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కలలో భార్యాభర్తలు కనిపిస్తే

### - శుభమా?.. అశుభమా?



**తెలుగు వెలుగు భూపాలపల్లి, ప్రతినిధి**
నిద్రలో కలలు అందరికీ వస్తాయి. ఆ కలల అంతరార్థం ఏమిటని చాలామంది ఆలోచిస్తూ ఉంటారు.కలలు శాస్త్రీయమా కాదా అనేది స్వానుభవంతో విశ్లేషించుకోవడం ఉత్తమం.
కానీ కలలు రాని మనిషి లేడు.ఆ కలల గురించి ఒక వివరణ.
భారతీయ జ్యోతిష్యం, స్వప్న శాస్త్రం ప్రకారం, నిద్రలో వచ్చే కలలు మన భవిష్యత్తు, ప్రస్తుత మానసిక స్థితి, రాబోయే శుభ-అశుభాల గురించి సంకేతాలు ఇస్తాయని ఒక నమ్మకం. ముఖ్యంగా భార్యాభర్తలు లేదా వారి దాంపత్య జీవితానికి సంబంధించిన కలలకు లోతైన అర్థాలుంటాయని నమ్మకం. కలలో భార్య ప్రశాంతంగా కనిపిస్తే బంధం బలంగా ఉందని, ఆర్థిక లాభాలు వస్తాయని సూచిస్తుంది. భర్త కనిపిస్తే భద్రత, మద్దతు లభిస్తుందని అర్థం. అయితే, భార్యాభర్తలు గొడవ పడినట్లు కల వస్తే అది ప్రేమ, అనుబంధం పెరగడానికి శుభ సంకేతమని స్వప్న శాస్త్రం చెబుతోంది.కలలు మన అంతర్గత ప్రపంచానికి అద్దం అని సిగ్మండ్ ఫ్రాయిడ్ స్పష్టం చేశాడు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను

### ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



**పతి, తెలుగు వెలుగు భూపాలపల్లి ప్రతినిధి**
ఆత్మకూరు, దామెర, నడికుడా మండలాల కాంగ్రెస్ నాయకులు, గ్రామ, బూతు అధ్యక్షులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి వారి గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు.

## రేపటి తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పోలీసు బందోబస్తు సిద్ధం: డిజిపి బి. శివధర్ రెడ్డి

**హైదారాబాద్: డిసెంబర్ 10 తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ నగరం మినహా రాష్ట్రవ్యాప్తంగా 3,800కు పైగా గ్రామ పంచాయతీలలోని సుమారు 37,000 వార్డులకు పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా పర్యవేక్షించేందుకు 3,000కు పైగా గ్రామ పంచాయతీలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష నిఘా ఏర్పాటు చేసినట్లు డిజిపి పేర్కొన్నారు.
పోలింగ్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతమైన బందోబస్తు చర్యలు చేపట్టామని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు సివిల్ పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీజీఎస్‌పీ) బలగాలతో పాటు, ఇతర ప్రభుత్వ శాఖలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని సైతం విధుల్లోకి తీసుకున్నామని ఆయన చెప్పారు. సున్నితత్వం ఆధారంగా అన్ని పోలింగ్ కేంద్రాలను 'క్లిష్టమైన', 'సాధారణ' కేంద్రాలుగా వర్గీకరించి, ఆయా ప్రాంతాల భద్రతకు అనుగుణంగా పోలీసు బలగాలను మోహరించినట్లు డిజిపి వివరించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పూర్తి భద్రతను ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు.
ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఇప్పటివరకు ?8.20 కోట్ల విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, ఇతర ప్రలోభకర వస్తువులను సీజ్ చేసినట్లు డిజిపి వెల్లడించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై మొత్తం 229 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా, 1,053 నాన్-బెయిలబుల్ వారెంట్లను అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల భద్రతా నిబంధనల పరిధిలోకి వచ్చే వ్యక్తుల లైసెన్స్ పొందిన అన్ని ఆయుధాలను డిపాజిట్ చేయించినట్లు ఆయన వివరించారు.
అక్రమ రవాణాను నియంత్రించేందుకు, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతో ఉన్న రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 54 అంతర్-రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. అలాగే, ఎన్నికల మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 537 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరియు 155 స్టాటిక్ నిఘా బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని డిజిపి శ్రీ బి. శివధర్ రెడ్డి తన ప్రకటనలో వివరించారు.

## డిసెంబర్ 20 వ తేదీ లోగా వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి

### - డిసెంబర్ 20 వరకు పెనాల్టీ లేకుండా అవకాశం

### -వ్యాపారులకుGHMC విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబర్ 10,తెలుగు వెలుగు**
గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను డిసెంబర్ 20, 2025 లోపు రెన్యువల్ చేసుకోవాలని GHMC కోరింది.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.
నిర్ణయించిన గడువు లోపు రెన్యువల్ చేస్తే ఎటువంటి పెనాల్టీ ఉండదని స్పష్టం చేసింది.
GHMCఆమోదించిన రీన్యువల్ పెనాల్టీ వివరాలు ఇలా ఉన్నాయి:
డిసెంబర్ 20, 2025 లోపు – పెనాల్టీ లేదు
డిసెంబర్ 21, 2025 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు – 25% పెనాల్టీ
ఫిబ్రవరి 20, 2026 తరువాత – 50% పెనాల్టీ
పెనాల్టీ లేకుండా రెన్యువల్ కు చివరి తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో, చివరి నిమిషం రద్దీ, పెనాల్టీలు తప్పించుకోవాలంటే వ్యాపారులు ముందుగానే రీన్యువల్ పూర్తి చేసుకోవాలని GHMC సూచించింది.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం ఏకగ్రీవ ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే భేటీ

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులతో బుధవారం తన నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 పంచాయతీలు ఏకగ్రీవం కావడం
సంతోషంగా ఉందన్నారు. ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సదుపాయం, గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. పరిగి మీదుగా రైల్వే ట్రాక్ ఏర్పాటుకు సర్వే పూర్తయిందని, త్వరలోనే ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించండి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాండూర్ మండలం బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ మద్దతు తీసుకొని పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం మంగళవారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు.బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన వాగ్దానాలు మర్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మరోమారు బూటకపు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దుర్గం చిన్నయ్య కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యల వల్ల కాంగ్రెస్ సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం డిసెంబర్ 11 2025



# ఈ స్థానం 20ఏళ్ల త్యాగం.. కెరీర్ తొలినాళ్లు గుర్తుచేసుకున్న

తెలుగు, హిందీతో పాటు హాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి ప్రియాంక చోప్రా . ఈ స్థానానికి రావడానికి తాను ఎంతో కష్టపడినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో ఎన్నో త్యాగాలు చేసినట్లు చెప్పారు."నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో తెలియలేదు. వచ్చిన ప్రతి ప్రాజెక్ట్‌ను అంగీకరించాను. అసలు అవకాశాలు రావడమే అదృష్టమని భావించాను. దీంతో ఎలాంటి పాత్ర అయినా ఓకే చెప్పేదాన్ని. 20ఏళ్ల వయసులో ఖాళీ లేకుండా ప్రాజెక్ట్‌లు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఇప్పుడు నా త్యాగానికి అవతలి వైపు చూస్తున్నట్లు ఉంది. నేనెంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. నా పుట్టినరోజులు మిస్ అయ్యాను. ఆఖరికి నా తండ్రి ఆసుపత్రిలో ఉంటే ఆయన చివరి రోజులలో కూడా నేను చూసుకోలేకపోయాను. పండగలు సెలబ్రేట్ చేసుకోలేదు. నా కుటుంబంతో గడిపిన సందర్భాలూ చాలా తక్కువ. ఆ సమయంలో అంత కష్టపడ్డాను కాబట్టి ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. 20 ఏళ్లు త్యాగం చేసి నేడు ఇలా ఉన్నాను" అని ప్రియాంక చెప్పారు. ఇప్పుడు తనకు నచ్చిన స్క్రిప్ట్‌లకు మాత్రమే ఓకే చెబుతున్నట్లు తెలిపారు. ప్రియాంక చివరిసారి హెడ్స్ ఆఫ్ స్టేట్ లో కనిపించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది విడుదలైంది. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'వారణాసి'లో నటిస్తున్నారు. ఇందులో ఆమె మందాకినిగా కనిపించనున్నారు. ఈ చిత్రం కోసం తెలుగు నేర్చుకుంటున్నట్లు ఇటీవల చెప్పారు. ఈ సినిమాలో తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పనున్నట్లు వెల్లడించారు.

# అలా చేయడం కరెక్ట్ కాదు.. కానీ: 'డ్యూడ్'పై పరుచూరి




గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో కబడ్డీ ఆడుకున్నాడంటూ 'డ్యూడ్' దర్శకుడు కీర్తీశ్వరన్ పై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురిపించారు. తన యూట్యూబ్ ఛానల్ వేదికగా ఈ చిత్రంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్తగా సినిమా తెరకెక్కించాలనుకునే వారికి కథా రచన విషయంలో ఈ చిత్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా దీపావళికి థియేటర్లలో విడుదలైంది. ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా గురించి పరుచూరి ఏమన్నారంటే..?

"ఈ కథలో పలు పార్శ్వాలున్నాయి. దర్శకుడు తెలివిగా ఓ విఫలమైన ప్రేమకథతో చిత్రాన్ని ప్రారంభించాడు. హీరో ఇష్టపడిన అమ్మాయి.. మరో వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో స్టోరీ సీరియస్‌గా వెళుతుందనుకుంటాం. కానీ, దానికి కామెడీ టచ్ ఇచ్చారు. అక్కడ చోటుచేసుకున్న పరిణామాలతో కథానాయకుడిని పోలీసులు అరెస్టు చేస్తారు. ఓ మంత్రికి మేనల్లుడు అని తెలిశాక కంగారు పడతారు. ఆ పాయింట్ లేకపోతే.. హీరో జైలుకెళ్లడం లాంటి అంశాలతో కథ నడిచేది. తన బావ అయిన హీరోపై ప్రేమను వ్యక్తం చేస్తూ ఉంగరం తొడుగుతుంది హీరోయిన్. ఆమె ప్రేమను అతడు అంగీకరించాడు అని ప్రేక్షకులు అనుకునేలా దర్శకుడు స్క్రీన్‌ప్లేని మలిచాడు. వివాహానికి ముందు మరో వ్యక్తితో గర్భం దాల్చగా.. దానిని తొలగించాలనుకుంటుంది హీరోయిన్. కానీ, వద్దు అని హీరో చెప్పడంతో అతడికి మంచి మార్కులు పడ్డాయి. 'హీరోయిన్ జన్మనిచ్చిన బిడ్డ.. హీరోకే పుట్టాడా?' అనే సందేహం కూడా కలుగుతుంది. ఎన్నో సినిమా కథలు రాసిన నాకే అనుమానం వచ్చింది"

"చిన్నారి ప్రాణం తీసేయాలని భావించిన హీరోయిన్ తండ్రి తుపాకీ గురిపెట్టి, హార్ట్‌ఎటాక్‌తో పడిపోవడం ట్విస్టు. అతడిని ఎవరు రక్షించారన్నదీ కథలో కీలక మలుపే. అయితే, మరో వ్యక్తి కారణంగా హీరోయిన్ ప్రెగ్నెంట్ అయినప్పుడు.. హీరోతో పెళ్లి చేయడం కరెక్ట్ కాదు" అని అభిప్రాయపడ్డారు. సినిమా తనకు నచ్చిందని తెలిపారు.

# వెంకటేశ్ - త్రివిక్రమ్ సినిమా టైటిలిదే.. అప్‌డేట్ పంచుకున్న టీమ్




త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా ఓ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ నేడు ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ నేటినుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం - 3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.



# ఈ నెల 12న అఖండ 2

## 11న ప్రీమియర్లు

నందమూరి బాలకృష్ణ 'అఖండ 2: తాండవం' చిత్ర విడుదలకు చిక్కులన్నీ తొలగాయి. 14రీల్స్ ప్లస్, ఈరోస్ సంస్థల మధ్య ఉన్న ఆర్థిక సమస్యలు పరిష్కారమవడంతో ఈ చిత్ర విడుదలకు మార్గం సుగమం అయింది. దీంతో ఈ సినిమాని ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు చిత్ర బృందం మంగళవారం రాత్రి ప్రకటించింది. 11న ప్రీమియర్ ప్రదర్శనలతోనే ఈ చిత్ర సందడి మొదలు కానుంది. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. విజయవంతమైన 'అఖండ' సినిమాకి కొనసాగింపుగా బోయపాటి శ్రీను తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రమిది. రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మించారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా ఈనెల 5నే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ.. ఈరోస్ సంస్థతో ఉన్న ఆర్థిక వివాదాలతో ఆఖరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. వారంలోపే చిక్కులన్నీ తొలగిపోయి మళ్లీ సినిమా విడుదల కానుండటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విడుదల ఖరారు




'నారీ నారీ నడుమ మురారి' చిత్రంతో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు శర్వానంద్. ఆయన.. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 14న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను అభిమానులతో పంచుకున్నారు. వినోదాత్మకంగా సాగే ఈ కుటుంబ కథా చిత్రం ప్రేక్షకుల్ని తప్పక అలరిస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# నువ్వు ఎక్కడున్నా.. వెతుక్కుంటూ వస్తా!



ఆది పినిశెట్టి హీరోగా జెనూస్ మొహమద్ తెరకెక్కించిన చిత్రం 'డ్రైవ్'. వి.ఆనంద్ ప్రసాద్ నిర్మించారు. మడోన్నా సెబాస్టియన్ కథానాయిక. కమల్ కామరాజు, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 12న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. "నువ్వు ఎక్కడున్నా.. నిన్ను వెతుక్కుంటూ వస్తా" అంటూ ఆఖర్లో ఆది చెప్పిన డైలాగ్ ట్రైలర్‌కు ఆకర్షణగా నిలిచింది.


# 'నరసింహా'కు సీక్వెల్ 'నీలాంబరి'!



రజనీకాంత్ నటించిన 'నరసింహ' చిత్రాన్ని ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 12న 4కేలో రీరిలీజ్ చేయనున్నారు. ఈ సందర్భంగా రజనీకాంత్ విడుదల చేసిన వీడియో సందేశంలో చిత్రం గురించి నాటి పలు విషయాలను పంచుకున్నారు. 'నీలాంబరి' టైటిల్‌తో చిత్రం రెండో భాగాన్ని రూపొందించడానికి చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. కథ, పాత్రలు చక్కగా కుదిరితే కచ్చితంగా చిత్రం రూపొందుతుందని వెల్లడించారు. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'నరసింహ' చిత్రంలో రమ్యకృష్ణ, సౌందర్య కీలక పాత్రలు పోషించారు.

# జయశ్రీ.. ఓ అందమైన నక్షత్రం

వైవిధ్యమైన పాత్రలు, కుర్రకారుని ఉర్రూతలూగించే ప్రత్యేక పాటల్ని ఎంచుకుంటూ అభిమానుల్ని అలరిస్తున్న అందాల తార తమన్నా.. ఇప్పుడు ఓ బయోపిక్‌తో మెప్పించడానికి సిద్ధమైంది. బాలీవుడ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'వి.శాంతారామ్: ది రెబల్ ఆఫ్ ఇండియా'. అభిజీత్ శిరీష్ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకనిర్మాత, నటుడు వి.శాంతారామ్ జీవితాధారంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తాజాగా ఇందులో తమన్నా.. శాంతారామ్ సతీమణి జయశ్రీ పాత్రలో కనిపించనున్నట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "జయశ్రీ.. ఓ యుగపు నక్షత్రం. వారసత్వం వెనక ఉన్న బలం" అనే వ్యాఖ్యల్ని జోడించింది. ఈ పోస్టర్‌లో తమన్నా.. అందంగా మెరిసిపోతూ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "జయశ్రీ పాత్ర మళ్లీ ప్రాణం పోసుకోవడం గౌరవంగా ఉంది. ఇందులో నేను భాగం కావడం గొప్ప బాధ్యతలా అనిపిస్తుంద"ని చెప్పుకొచ్చింది. సిద్ధాంత్ టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాశ్ కాలే, సరితా అశ్విన్ వర్ధే నిర్మిస్తున్నారు.



‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456